నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 13 అక్టోబర్ 2023 పేజీలు 12
గుంటూరు పల్నాడు

### కృష్ణా నీటి విషయంలో..

# ఎడతెగని పంచాయితీ

- 2015 లో జరిగిన 66:34 నిష్పత్తి లోనే కేటాయింపు ఉండాలి
- మాకు 50:50 నిష్పత్తిలోనే నీటిని ఇవ్వాలని తెలంగాణా పట్టు
- 8 ఏళ్ళుగా ఇదే తంతు అంటోన్న ఆంధ్ర అధికారులు
- పున:పరిశీలనకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం
- రాష్ట్ర ప్రయోజనాలు కోసం న్యాయస్థానం ఆశ్రయించనున్న సర్కార్
- రాష్ట్ర ప్రయోజనాలు తెలంగాణాకు తాకట్టు అంటూ విమర్శ

3 లో



## కృష్ణా జలాల విషయంలో... రాష్ట్ర రైతుల ప్రయోజనాలు తాకట్టు



**గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని**

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ఆంధ్ర రాష్ట్ర రైతుల ప్రయోజనాలను ఏపీ సీఎం తెలంగాణకు తాకట్టు పెట్టాడని యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. గురువారం పిడుగురాళ్ళ టిడిపి కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు సీఎం జగన్ తన ఆస్తులను రక్షించుకోవడానికి తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీరు ఇచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వంలో లేదన్నారు. రాష్ట్ర విభజన సమయంలో నీటి కేటాయింపులు జరిగాయన్నారు. ఆ ప్రకారంగా జరుగుతున్న క్రమంలో తెలంగాణ అభ్యంతరం పెట్టిందని కేంద్ర ప్రభుత్వం వాటాల పునః పరిశీలన చేసిందన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి మండల తీర్మానం చేసిందన్నారు. వీటన్నింటికీ ఏమీ అడ్డు చెప్పకుండా జగన్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. వర్షాలు లేని కారణంగా సాగునీరు లేకపోవడంతో ఏడాది వరి పండించలేకపోయారన్నారు. అయితే వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా సమావేశాలు నిర్వహించాలన్నారు. వీటన్నిటిని **మిగతా 3వ పేజీలో**

# ఉమ్మడిగా పనిచేస్తాం

- ఉమ్మడి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం
- జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టీనా దంపతులను కలిసిన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలంతా పూర్తి సమన్వయంతో ఉమ్మడిగా కలిసి పనిచేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. శాసనమండలిలో ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి గురువారం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, తాడికొండ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త కత్తెర సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కత్తెర సురేష్ దంపతులు లేళ్ళ అప్పిరెడ్డిని సాదరంగా స్వాగతించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేసే క్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సంకల్పించినట్లు చెప్పారు. అదే సమయంలో ప్రభుత్వంపై ప్రతిపక్షాల విషప్రచారాన్ని తిప్పికొట్టి, పెత్తందారుల పక్షాన నిలబడి విపక్షాలు చేస్తున్న కుట్రలు, పేదల పక్షాన నిలబడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు వ్యతిరేకంగా వారు పన్నుతున్న కుతంత్రాల వాస్తవాలను **మిగతా 3వ పేజీలో**

### జనసేనలో నాదెండ్ల ప్రస్థానం

# స్ఫూర్తిదాయకం

- తెనాలి అభివృద్ధిపై నాదెండ్లది చెరగని ముద్ర
- హుందాతన రాజకీయాలకు కేరాఫ్ అడ్రెస్ నాదెండ్ల
- జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీలో నాదెండ్ల మనోహర్ ప్రస్థానం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీలో చేరి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి , బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 297 మంది శాసనసభ్యులు ఉన్న అసెంబ్లీలో సభాపతిగా నాదెండ్ల వ్యవహరించిన తీరు నభూతో నభవిష్యత్ అని కొనియాడారు. భూతులతో, అసభ్యపదజాలంతో నేటి రాజకీయ నేతలు వ్యవహరిస్తున్న కంపుకొట్టు రాజకీయాలకు భిన్నంగా ఎక్కడా పరుష పదజాలం వాడకుండా విషయాన్ని ప్రజలకు అర్ధమయ్యే రీతిలో నాదెండ్ల మాట్లాడే తీరు ఎంతో ఆదర్శనీయమన్నారు. రాజకీయాల్లో విలువలకు, **మిగతా 3వ పేజీలో**



## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ప్రార్ధనలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నారా చంద్రబాబు నాయుడు మీద కక్షపూరితంగా పెట్టిన కేసులు నుండి ఆయన త్వరగా బయటకు రావాలని, త్వరగా బెయిల్ మంజూరు కావాలని కోరుకుంటూ సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గురువారం సీయోను లుధారన్ చర్చిలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సి సెల్ నాయకులు బండారు నాగరాజు, శనగ పూల నరసింహారావు, బలిజేపల్లి సురేష్ కుమార్, బొక్క సంగీతరావు, జి సుశీల, లక్ష్మీ తులసి, పార్టీ సీనియర్ నాయకులు గన్నమనేని శ్రీనివాసరావు, జింక లోకేశ్వరరావు, పోట్ల ఆంజనేయులు, దివ్వెల శ్రీనివాసరావు, వక్కంటి అజయ్ కుమార్, పొట్ల ఆంజనేయులు, కంబాల వెంకటేశ్వరరావు, రేవతి శివప్రసాద్, ఎల్లినేడి వాసు, పాల్గొన్నారు.

## విజయలక్ష్మి లాంచి విజయవాడకు తరలింపు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: పలనాడు జిల్లా మాచర్ల మండలంలోని విజయపురి సౌత్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక కేంద్రమైన లాంచి యూనిట్‌లోని పాడైపోయిన విజయ లక్ష్మి లాంచ్‌ని విజయవాడకు తరలిస్తున్నారు. లాంచ్ యూనిట్ మేనేజర్ భైరవ స్వామి మాట్లాడుతూ విజయపు రిసౌత్ లో మొట్టమొదట 1964 సంవత్సరంలో లాంచి స్టేషన్ అనుపు వద్ద ప్రారంభించారు. లాంచ్ యూనిట్ కి మొట్ట మొదటి లాంచి విజయలక్ష్మిగా పేర్కొన్నారు. అప్పటి నుంచి 39 సంవత్సరాలుగా విజయపురిసౌత్ పర్యాటక కేంద్రంలో సేవలందించి గత కొంతకాలంగా మరమ్మ త్తుల కు గురైనట్టు తెలిపారు. ఈ లాంచి ని విజయవాడ బరం పురం పార్కుకు తరలించి అక్కడ మరమ్మత్తులు చేసి మరల పర్యాటకులు ప్రయాణించే విధంగా నడుపుతారని మేనేజర్ భైరవ స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజార్ వినయ్ తుల్లా లాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## టి టి డి వారికి ఎకరం భూమి కేటాయింపు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ ఆదేశాలమేరకు 75తాళ్లూరు గ్రామంలో పూర్వసమితి ఆవరణలో కళ్యాణమండపం నిర్మాణానికి ఎకరం భూమి కేటాయించి స్వాధీన పత్రాలను స్థానిక ఎమ్మార్వో జియా ఉల్ హక్ టిటిడి ప్రాపర్టీస్ ఎమ్మార్వో ఏ మధుసూధన్ రావు కి గురువారం అందజేశారు .ఇప్పటికే రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా దాతలు వాటాగా 40లక్షలు డిడి లు టి టి డి వారికి చెల్లించారు. ఈకార్యక్రమంలో టి టి డి ఎ ఈ జగన్మోహన్రా వు,,టి. బాలాజీ,,సర్వేయర్ శివశ్రీనివసరావు, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి నరెడ్డి శ్రీనివా సరెడ్డి, సచివాలయ సర్వేయర్ కోమలి,వీఆర్వో ప్రసాద్,,గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: ఢిల్లీలో న్యూస్ క్లిక్ మీడియా చానెల్స్ పై ఎన్ఐఏ అక్రమ దాడులను నిరసిస్తూ పట్టణంలో జర్నలిస్టులు,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆర్అండ్ బి బంగ్లా సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కేఎస్ చక్రవర్తికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాస్తవాలు మాట్లాడే వారిపై దేశద్రోహులు పేరుతో అక్రమ కేసులు పెట్టిస్తుం దని దాన్లో భాగంగానే న్యూస్ క్లిక్ చానెల్స్ ఆఫీసులపై దాడులు జరిపి సిబ్బందికి చెందిన సెల్ ఫోన్లు,కంప్యూటర్లు స్వాధీ నం చేసుకున్నాయని వారిపై కేసు నమోదు చేశాయని,అదేవిధంగా మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న నెపంతో ప్రజా సంఘాల నాయకుల ఇండ్లపై ఎన్ఐఏ అక్రమ దాడులు జరిపి భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆయన విమర్శించారు.ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఎన్ఐఏ దాడులను ఖండించాలని,ఎన్ఐఏ సంస్థను వెంటనే రద్దు చేయాలని,మీడియా మిత్రుల, వామపక్ష సంఘాలపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే భాగంగా సిఏఏ,ఎన్ఆర్సి,ఢిల్లీ రైతు ఉద్యమం, మణిపూర్ ఘటన తది తర అంశాలను, మీడియా ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసిందని,దీనిని జీర్ణించుకోలేని బిజెపి ఆ సంస్థలపై నిర్బం ధాన్ని ప్రయోగిస్తుందని వారు విమర్శించారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవడం కోసం మీడియాను,పత్రికా స్వేచ్ఛను కాపాడు కోవలన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయ కులు తెలగపల్లి శ్రీనివాసరా వు,భక్తులు వెంకటేశ్వర్లు,బాబు, రామ కృష్ణ,సిపిఐ నాయకులు కృష్ణ నాయక్, సుజాత, వెంకటేశ్వర్లు,సిపిఐ ఎంఎల్ పార్టీ నాయ కులు నీలాద్రి రాంబాబు,అనిల్ కుమా ర్,కొండారెడ్డి చెన్నయ్య, వెంకట స్వామి, ఎం సిపిఐ నాయకులు ఓర్చు కృష్ణ, భారత్ బచావో బచావో నాయ కులు కోలా నవజ్యోతి,వివిధ ప్రజా సంఘాలనాయకులు,విలేఖరులు మంద అనిల్ కుమార్, కొమ్మా మహేష్ కుమార్, ఆరిఫ్, అనంతుల శ్రీనివాసరావు, రంజాన్ వలి, కోట బాబురావు, మల్లేశ్వరి, మురళి, శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.


# బైకుల దొంగ అరెస్టు

### 11 బైకులు స్వాధీనం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలో కొంతకాలంగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ సీఐ టి బాలకృష్ణ తెలిపారు. గురువారం బాలకృష్ణ పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ పట్టణానికి చెందిన మొగిలి నాగరాజు కొంతకాలంగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్నారని అన్నారు. విషయంపై నిఘా ఉంచిన టౌన్ ఎస్ఐ సౌందర్ రాజన్ బైకుల దొంగ నాగ రాజును అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. నాగరాజు తో పాటు మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, నిందితుడి నుంచి 11 లక్షల 59 వేల రూపాయల విలువైన 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడు నాగరాజు పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పెట్టనున్నట్లు సీఐ తెలిపారు. బైకుల విషయంలో చాకచక్యంగా వ్యవహరించి స్వాధీనం చేసుకున్న ఎస్ఐ సౌందర్ రాజన్ ను సీఐ బాలకృష్ణ అభినందించారు. ముఖ్యంగా బైకు యజమానులు తమ బైకుకు యాంటీసెట్ లాక్ బిగించుకోవాలని సీఐ సూచించారు.

# ప్రముఖ న్యాయవాది కాయితి సైదారెడ్డి మృతి



రెంటచింతల, మేజర్‌న్యూస్: బీజేపీ నేత, ప్రముఖ న్యాయవాది కాయితి సైదారెడ్డి(66) గురువారం మధ్యాహ్నం గుంటూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గుంటూరులోని కోర్టులో ఓ కేస్ విషయంలో ఆయన వాదోపవాదాలు జరుపుతుండగా హృద్రోగానికి గురయ్యారు. వెంటనే చికిత్స కై ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.స్వగ్రామమైన రెంటచింతల లోని వై ఆర్ ఎస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన ఆయన న్యాయవాద వృత్తిపై మక్కువతో గుంటూరులో ఉన్నతాభ్యాసం చేశారు.గత 32 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తి కొనసాగిస్తూ నగరంలో ప్రముఖ న్యాయవాదిగా పేరొందారు.తొలుత నుంచి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అవపోసన పట్టిన ఆయన బీజేపీ నేతగా రాణించి వివిధ పదవులు చేపట్టి పార్టీకి సేవలందించారు.పాఠశాల పూర్వ విద్యార్థి సైదారెడ్డి అకాల మృతికి వై ఆర్ ఎస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఏచూరి వెంకట సైదయ్య, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పల్నాడు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు సత్తెనపల్లి సర్కిల్లో రాజుపాలెం ,ముప్పాళ్ళ ,నకిరేకల్ ,సత్తెనపల్లి రూరల్ పిఎస్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పు అని సత్తెనపల్లి రూరల్ సీఐ పి ప్రేమయ్య తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో క్రికెట్ బెట్టింగులు గానీ, లాటరీలు గానీ, సింగిల్ నెంబర్లు గానీ, పేకాట గానీ ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. గతంలో ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినవారి మీద నిఘా ఉంచటం జరుగుతుందని స్పష్టం చేశారు. అలానే క్రొత్తవారు ఎవరైనా ఇటువంటి వాటిలో పాల్గొన్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# అంబటి తీరుతో ఆయకట్టుకు అన్యాయం..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ అనాలోచిత విధానం...జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు సకాలంలో స్పందించని కారణంగా ఖరీఫ్ కుప్పకూలిపోయిందని పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికారప్రతినిధి, న్యాయవాది పూజలకోటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. లోపాయికారి రాజకీయమో ఏమో తెలంగాణాకు అంబటి, జగన్ మోకరిల్లడం హేయమన్నారు.రైతుపక్షాన ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయించడం రాష్ట్ర ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనమన్నారు. లోకేష్ పట్ల అంబటి అనుచిత వ్యాఖ్యలు అసందర్భ ప్రేలాపనలు దిగజారుడు రాజకియం కాదా అని కోటయ్య ఏద్దేవా చేసారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కోటయ్య మాట్లాడారు. సమావేశం లో సత్తెనపల్లి నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతిరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గళమెత్తితే తప్పుడు కేసులు పెట్టడం రాజ్యాంగ విరుద్ధం కాదా అని నిలదీశారు. న్యాయ వాదులు బోడపాటి లక్ష్మి చిన్నయ్య, దివ్వెల శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రభుదాసును పరామర్శించిన న్యాయవాదులు



గురజాల, మేజర్‌న్యూస్ : ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బార్ అసోసియేషన్ కోశాధికారి కలివెల ప్రభుదాసు ను న్యాయవాదులు గురువారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో అధ్యక్షులు షేక్ జానీ భాష, సీనియర్ న్యాయవాదులు కందిమల్ల సూర్యరాజు, ఎం ప్రసాదరావు, కర్ర చిన్న కోటేశ్వరరావు ఉన్నారు.

## వెంకటేశ్వర్లను పరామర్శించిన చల్లగుండ్ల



గురజాల, మేజర్‌న్యూస్: గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గురుస్వామి కొంగర వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుండ్ల శ్రీనివాస్ గురువారం పరామర్శించి, అయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని ఆర్థిక సాయంఅందించారు.

## రాములమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన చల్లగుండ్ల



గురజాల, మేజర్ న్యూస్ : మండలంలోని పులిపాడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వట్టికొండ సుబ్బారావు సతీమణి వట్టి కొండ రాములమ్మ భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ నియో జకవర్గ సీనియర్ నాయకులు చల్లగుండ్ల శ్రీనివాస్ పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి సంతాపం తెలిపారు.

## కృష్ణా జలాల విషయంలో...
## రాష్ట్ర రైతుల ప్రయోజనాలు తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

ఏమీ పరిగణలోకి తీసుకోకుండా రైతులను దగా చేస్తున్నారన్నారు. గతంలో పరిస్థితి ఈ విధంగా ఉండేది కాదని, సాగునీటి లభ్యత సక్రమంగా లేని సమయంలో ప్రత్యనే పంటలు వేసుకోవాలన్న ప్రచారం కూడా చేసేవారన్నారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసిపి రైతుల ప్రయోజనాలను తాకట్టు పెడుతుంది అన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలా ఉండగా, మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో బూతులు సచివాలయంలోకి మార్చారని, టీడీపీ నాయకులు రాకుండా రిగ్గింగ్ చేయాలని ప్రణాళికలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ ఫిర్యాదు చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఎవరూ బయటకు వచ్చే పరిస్థితి లేదని, ప్రదర్శన చేసినా, ప్రశ్నించినా కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ జైలు జీవితం అనుభవించారు కాబట్టి చంద్రబాబును కూడా జైలుకు పంపాలనే ఆలోచన తప్ప ఏమీ లేదన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారని, సాక్షి టీవీ, ఛానల్‌కు కోట్ల రూపాయలు యాడ్స్ రూపంలో ప్రభుత్వం ధనం ధారాదత్తం చేస్తోందని యరపతినేని ఆరోపించారు. అడుగడుగునా టీడీపీ నాయకులపై కేసులు పెడుతున్నారని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, 2024లో టీడీపీ అధికారంలోకి వస్తే మీ పరిస్థితి ఏమిటో అర్ధం చేసుకోవాలన్నారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని యరపతినేని అన్నారు. పల్నాడులో విచ్చలవిడిగా మైనింగ్ మాఫియా జరుగుతోందని, ప్రైవేటు భూములు వదలకుండా కబ్జా చేస్తున్నారని, వ్యవస్థలు అన్నీ సర్వం నాశనం చేశారని విమర్శించారు. టీడీపీ వారిపై దాడి చేసి, మరలా వారిపైనే కేసులు నమోదు చేస్తున్నారని యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు.

## ఉమ్మడిగా పనిచేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ముందుంచుతామని తెలిపారు. గడచిన నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి పథకాలు పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయన్నారు. జగనన్న సురక్ష ద్వారా అనేక సేవలు ప్రతి ఇంటిలోని పౌరులందరికీ అందుతున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసి, విస్తృత స్థాయిలో ఆరోగ్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇవన్నీ కూడా రాష్ట్రంలో పేదల జీవితాలను మేలిమలుపు తిప్పి వాళ్ళ కుటుంబాలలో కాంతిపుంజాలు పూయించే మహత్తర కార్యక్రమాలని లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ, లేళ్ళ అప్పిరెడ్డిని శాసనమండలిలో ప్రభుత్వ విప్‌గా నియమించడం ద్వారా ఒక సమర్ధుడైన రాజకీయ నాయకుడికి సీఎం జగన్ సముచిత స్థానం కల్పించినట్లైందని పేర్కొన్నారు. విధేయత, విశ్వసనీయతకు మారుపేరైన లేళ్ళ అప్పిరెడ్డి నడవడికతో విప్ పదవికి మరింత వన్నె పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగడం ఐదుకోట్ల మంది ప్రజలకు చారిత్రాత్మక అవసరం అని పేర్కొన్నారు. తమ ప్రయోజనాలే పరిరక్షణగా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నట్లు చెప్పారు. తాడికొండ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త కత్తెర సురేష్ మాట్లాడుతూ, లేళ్ళ అప్పిరెడ్డితో తనకు అత్యంత సన్నిహిత సంబంధం ఉందనీ, తనకు పరిచయం అయ్యే నాటికే ఆయన ప్రజా హిత కార్యక్రమాలలో అత్యంత చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి తలపెట్టని విధంగా ఓవైపు ఇన్ని కార్యక్రమాలు చేస్తూనే మరోవైపు జగనన్న ఆరోగ్యసురక్షను తీసుకువచ్చారని తెలిపారు. ఇది పేదవాడి ఆయుష్యును పెంచే, ఓ ముందు చూపు గల ముఖ్యమంత్రి ఆలోచనకు అద్దం పడుతుందని కొనియాడారు.

**జగనన్న ఇళ్ళు కాదు.. ఊళ్ళు : ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి**

అనంతరం మేడికొండూరు మండలం పేరేచర్లలో జరిగిన జగనన్న కాలనీల గృహప్రవేశ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల రెడ్డి, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు తదితరులతో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి పేదవాడికీ సొంతంగా స్థలం ఉండాలి.. అందులో ఇళ్ళుండాలి.. అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ లక్షలాదిమందికి నివేశన స్థలాలు మంజూరు చేయడమే కాక అందులో ఇళ్ళు కూడా నిర్మించి ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. అందులో భాగంగా ఇప్పుడు జగనన్న ఇళ్ళు కాదు.. ఊళ్ళు నిర్మితమైన నిజం అందరి కళ్ళెదుటే ప్రత్యక్ష నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల పట్ల ప్రజల్లో చాలా మంచి స్పందన కనిపిస్తుందన్నారు. అందుకే జగన్ పాలన పట్ల ప్రజల్లో ఆదరణ రోజురోజుకు పెరుగుతుందనీ... రానున్న ఎన్నికల్లో 175 స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమనీ... ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు.

# కృష్ణా నీటి విషయంలో.. ఎడతెగని పంచాయితీ

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

కృష్ణా నీటి పంనకాల విషయంలో మళ్ళీ యుద్ధం మొదలు కాబోతోంది. గత తొమ్మదేళ్ళుగా సాగుతోన్న కృష్ణా జలాల కేటాయింపు విషయంలో మళ్ళీ రెండు రాష్ట్రాల మధ్య కేంద్రం చిచ్చు పెడుతున్నట్లుగా భావిస్తున్నారు. విభజన చట్టంలో పొందు పరిచినట్లుగా బచావత్ అవార్డు క్రారమే నీటి కేటాయింపు చేస్తున్నట్లు కేంద్ర జలశక్తి శాఖ ఒకసారి ప్రకటిస్తే ఇప్పుడు వాటిని పునం సమీక్షించేందుకు కేంద్రం మంత్రి మండలి ఆమేదం చేయడ పట్ట ఆంధ్ర ప్రయోజనాలను దెబ్బతీసినట్లుగా ఉంది. ఇప్పటి వరకు "ఎడ్డెం అంటే..తెడ్డెం..తెడ్డెం అంటే ఎద్దెం.." అనే తెలంగాణా వాదనకు ఎన్నఇకల నేపధ్యంలో కేంద్రం తెంగాణా వాదనకు మొగ్గ చూపినట్లు తెలుసోంది. గత తొమ్మదేళ్ళుగా సాగునతోన్న కృష్ణా జలాల వాటాల విషయంలో ఎట్టకేలకు 2023-24 లో స్పష్థత చేకూరినట్లుగా భావిస్తున్న నేపధ్యంలో కొత్తగా మళ్ళీ ఈ పరిస్థిని తీసుకొచ్చినట్లుగా చెపుతున్నారు. గత ఎనిదేళ్ళుగా సాగునీటి విషయంలో తెలంగాణా, ఆంద్రప్రదేశ్‌కు రగడ జరుగతున్న నేపధ్యంలో ఇరు రాష్ట్రాల అధికారులు వాటాల విషయంలో పట్టు సలడటం లేదు. దీంతో కేటాయింపులు మృగ్యంగా మారాయి. 2015 బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 66:34 నిష్పత్తి ప్రకారమే నీటి కేటియింపులు ఉండాలని ఆంధ్ర పట్టు పడుతున్న గా ఎప్పటి నిర్ణయాలు అప్పుడే నంటూ 50:50 నిష్పత్తి ప్రకారం నీటి కేటాయింపులు ఉండాలని తెలంగాణా అధికారులు పట్టు పడుతున్నారు. దీంతో గత తొమ్మదేళ్ళుగా నీటి కేటాయిపుల విషయంలో సమావేశాలు జరుగతున్నప్పటికీ కొలిక్కి వచ్చిన దాఖలాలు లేవు. ఈ నేపధ్యంలో 2023-24 నీటి సంవత్సరంలో కృష్ణాలో 66:34 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. దీని ప్రకారం కేఆర్ ఎంబి అంటే కృష్ణానది యాజమాన్య బోర్డు పంపిణీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దీని ప్రకారం రిజర్వాయర్లు, సాగుకు యోగ్యమైన భూమి, స్థిరీకరణ ఆయకట్టును అనుసరించి నీటి కేటయింపులు చేశారు. అయితే తెలంగాణా దీనిని వ్యతిరేకిస్తుంది. 2014 లో జరిగిన బప్పందం కేవలం ఒక్క సంవత్సరానికే పరిమితమైందని తెలంగాణా వాధిస్తుంది. మళ్ళీ ఒప్పందాలు జరగాలని కృష్ణా జలాలను 50:50 శాతంగా ఉండాలని తెలంగాణా పట్టుపడుతూనే ఉంది. ఈ నేపధ్యంలో కేంద్ర జలశక్తి శాఖ కేటాంపులు చట్ట క్రారమే జరిగాయని భావిస్తూ 66:34 నిష్పత్తి ప్రకారం కేటాయింపుటు చేసినట్లు తెలుసోంది. ఇదిఇఖులావుండగా, ఎన్నఇకల నేపధ్యంలో బిజెపి ప్రభుత్వం కృష్నా నీటి కేటాయింపుల విషయంలో పునం పరిశీలన చేయాలని నిర్ణయం తీసుకున్న నేపధ్యంలో కేంద్రం మండలి తీర్మానం చేమఅయడంతో ఆంధ్రప్రదేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటే చూస్తు ఊరుకోమని న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించినట్లు తెలుసోంది. కాగా సాగునీటి విషయంలో ప్రభుత్వం ఒక నిర్ధిష్ట ప్రణాళిక లేకుండా వ్యవరించబట్టే కేంద్రం ఇష్ట వచ్చినట్లు చేస్తుందని ప్రతిపక్ష టిడిపి ఆరోపిస్తుంది. తెలంగాణాలో ఉన్న జగన్ ఆస్తులు కాపాడుకోవడానికే రాష్ట్ర రైతుల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాడని టిడిపి సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు.

**కొత్త ట్రిబ్యునల్ కావాలి :**

కృష్ణా నది జలాల పంపిణీ విషయంలో మాకు కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని తెలంగా ణా కోరుతుంది. అయితే అది కుదరదని అన్నీ అంశాలను పరిశీలించిన తరువాతే మీకు నీటి కేటియంపులు జరిగాయని కేంద్ర జలశక్తి స్పష్టం చేసిందని సెపెంబర్ 9న జరిగిన సమావేశంలో స్పష్టం చేసింది. కాగా అదనపు జలాల కోసం ఏర్పాటు చేసిన బ్రిజేజ్ కుమార్ ట్రిబ్యునల్ సుప్రీంకోర్టు డిక్రితో సమానమని న్యాయ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేసినప్పటికి కేంద్రం మళ్ళీ పునం సమాక్షకు ఎలా అంగీకరించిందో అర్ధకావడంలేదని పాపోతున్నారు. ఇదిలావుండగా, శ్రీశైలం నుంచి 34 టీఎంసీలకు మించి ఆంధ్రప్రదేశ్ నీటిని వాడకూడదన్న నిబంధన ఉంది. అయినా శ్రీశైలం జలాలను కృష్ణా బేసిన్ అవతకు ఆంధ్ర పంపిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో కేటాయించిన కృష్ణా జలాలాల్లో 20 శాతం తాగునీటి అవసరాలకు ఇవ్వాలన్న నిబంధన కూడా ఉంది. అయితే అది అమలు కావడంలేదని తెలంగాణా వాధిస్తుంది. దీంతో తెలంగాణా కేంద్ర జలశక్తి శాఖను నిందిస్తూ నీటి ఒప్పందాలు సక్రమంగా అమలు చేయడం లేని తెలంగాణా అధికారులు పేర్కొంటున్నట్లు సమాచారం అందుతోంది. ఏది ఏమైనా బచావత్ అవార్డు ప్రకారం నీటి కేటాయింపులు చేసిన నేపధ్యంలో వర్షాలు ఎక్కువగా పడితే నీటి సంక్షోభం ఉండదని అన్నదాతలు అంటున్నారు. కాగా, ట్రిబ్యునల్ నిర్నయించిన ప్రకారం ఏపికి 512.04 టిఎంసీలు, తెలంగాణాకు 298.96 టిఎంసీలను కేటాయించాల్సిందేనంటూ రాష్ట్ర ప్రభుత్వం పట్టు పడుతోంది.

**కాల్వల మరమ్మతుల కోసం ప్రణాళిక ఏది..?**

సాగునీటి రంగంలో ప్రధాన భూమిక పోషించే కాల్వల మరమ్మతులకు సంబంధించి ఇప్పటి వరకు ప్రణాళికను సిద్ధం చేయలేదన్న భావన అన్నదాతలలో వ్యక్తమవుతోంది. గత ఏడాది కాల్వ మరమ్మత్తులో భాగంగా నీటి పారుదల శాఖ సుమారు రూ.5.65 కోట్లు కేటాయించిన నేపధ్యంలో ఈ ఏడాది ఎంత మేరకు నిధులు మంజూరు చేస్తారో అర్ధం కాకుండా ఉంది. ఒక వైపు వ్యవసాయ సీజన్ ప్రారంభం అవున్న తరుణంలో నేటి వరకు కాల్వల మరమ్మతులకు సంబంధించిన చర్యలు తీసుకోలేదన్న భావన కర్షకులలో వ్యక్తమవుతోంది. కాగా ప్రభుత్వం సాగునీటి లభ్యత సక్రమంగా లేని కారణంగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని వ్యవసాయశాఖ కనీసం రైతులకు సమావేశాలు నిర్వహించి చెప్పలేదని ప్రతిపక్ష టిడిపి వ్యాఖ్యానిస్తుంది. రైతులను అన్నీ చేశామని చెప్పుకుంటూ వారిని మభ్య పెడుతున్నఆరని కూడా పేర్కొంటోంది. ఈవిషయంలో రైతు మేల్కోవాలని కూడా సూచించింది. కాల్వల నిండా తూడి కాడలతో నిండి ఉన్నాయి. వీటిని తొలగించని పక్షంలో ఎన్ని క్యూసెక్కుల నీటిని విడుదల చేసినా ఉపయోగం ఉండదు. ఇటీవల రోజుకు 1000 క్యూసుక్కుల మేద విడుదల చేసినప్పటికీ అవి సక్రమంగా నీరు అందలేదన్న భావన వ్యక్తమవుతోంది. కాల్వ చివరి భూములకు నీరందని పరిస్థితి కన్పిస్తుంది. ఈనేపధ్యంలో ఖరీప్ విషయంలో జాగ్రత్తలు పాటించని పక్షంలో ఒక వైపు నకిలీ విత్తనాలు, మరో వైప సాగునీరు అందని పరిస్థితి నెలకొంటే అన్నదాతలు సైతం అన్నమో రామచంద్రా అని కేకలు వేయాల్సిన దుస్థితి నెలకొంటుందనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

### విజ్ఞాన్‌ను సందర్శించిన అబెట్
## అక్రిడిటేషన్ ప్రాసెస్ తనిఖీ బృందం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీను అబెట్( అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ) అక్రిడిటేషన్ ప్రాసెస్ కమిటీ బృందం తనిఖీ నిర్వహించింది. అమెరికా నుంచి వచ్చిన 11 మంది సభ్యులతో కూడిన తనిఖీ బృందం యూనివర్సిటీలో మూడు రోజుల పాటు తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అబెట్ అక్రిడిటేషన్‌కు దరఖాస్తు చేసుకుని తనిఖీ పూర్తి చేసుకున్న మొట్ట మొదటి యూనివర్సిటీ విజ్ఞాన్ అని తెలియజేసారు. తనిఖీ విజయవంతమై అబెట్ అక్రిడిటేషన్ సాధించినట్లైతే విదేశాలలో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతాయని తెలియజేసారు. వీటితో పాటు విదేశాలలో ఉన్న యూనివర్సిటీలతో విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్, అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. అబెట్ అక్రిడిటేషన్ ఉన్న యూనివర్సిటీలకు ఎప్పటికప్పుడు సెల్ఫ్ అసెస్‌మెంట్‌తో పాటు కంటిన్యూస్ ఇంప్రూవ్‌మెంట్ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఐక్యూఏసీ సిబ్బంది, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## జనసేనలో నాదెండ్ల ప్రస్థానం స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

విశ్వాసానికి నిలువెత్తు రూపంగా నాదెండ్ల నిలుస్తారన్నారు. దశాబ్ద కాల శాసనసభ్యుడిగా తెనాలి అభివృద్ధిపై నాదెండ్లది చెరగని ముద్ర అన్నారు. నాదెండ్ల నాయకత్వం కోసం తెనాలి ప్రజలు ఎదురుచూస్తున్నారని రానున్న ఎన్నికల్లో తెనాలి ప్రజల ఆశ నెరవేరనున్నదని జోస్యం చెప్పారు. అవినీతి, అరాచకాలే ఆలంబనగా దోపిడీలు, దాడులే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ దాష్టీక పాలనపై రాజకీయ యుద్ధం చేస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు కొండంత అండగా నాదెండ్ల నిలిచారన్నారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉండి, పార్టీలో ఉన్నతస్థాయిలో ఉన్నా కూడా ఒక సామాన్య కార్యకర్తలా నిరంతరం పార్టీ అభ్యున్నతికి కష్టపడుతున్న నాదెండ్ల మనోహర్ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, గడ్డం రోశయ్య, కొలసాని బాలకృష్ణ, స్వామి, కోలా అంజి, బాలాజీ, వడ్డె సుబ్బారావు, దాసరి రాము, ఫణి, అన్వేష్, రాంబాబు, రేవంత్, మణి, సైదా, తాడికొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణం సుబ్బయ్యతోట లోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తొలుత మున్సిపల్ కమీషనర్ గోవిందరావు శిబిరాన్ని ప్రారభించారు. అన్ని విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ తోట వెంకట రమణ, కౌన్సిలర్ ఈసుబ్ ఆలీ, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్





తలహాఖాన్, విడదల కమలేంద్ర, యువజన అధ్యక్షుడు కందుల శ్రీకాంత్, 21,22,23 వార్డ్ ఇంచార్జ్ ఆలపాటి వెంకటరావు, నాగిశెట్టి భాగ్యలక్ష్మి, నాయుడు శివపార్వతి పట్టణ జేసియస్ ఇంఛార్జీలు తోట బ్రహస్వాములు, విడదల శ్రీనివాసరావు, కుప్పల శంకర్, వంశీ, పొత్తూరి వాణి పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి రోటరీ క్లబ్ చేయూత




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మురికిపూడి గ్రామానికి చెందిన వడిగా బాల సుబ్రమణ్యం కుమారుడు తేజేష్ స్కేటింగ్ క్రీడలో అత్యంత ప్రతిభ కనబరచి ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడేందుకు హైదరాబాద్ లో శిక్షణ పొందుతున్నాడు. ఇటీవల ఈ విద్యార్థికి ఆసియా క్రీడలలో ఆడేందుకు అవకాశం లభించింది. దీనికి 3లక్షల రూపాయలు అవసరం అవుతాయి. అయితే ఆర్థిక ఇబ్బందులు కారణంగా వెళ్లలేక పోతున్న నేపథ్యంలో స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ పండరీ పురం వారు స్పందించారు. క్లబ్ సభ్యులు సేకరించిన 25 వేల రూపాయలు ఆర్థికసాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్సులు లింగయ్య చౌదరి, ధోరడ్ల మనోజ్ కుమార్, ట్రెజరర్ శ్రీనివాసరావు, చెంచు పున్నయ్య, అలంగార్ మోహన్, లంక అదిరెడ్డి, రఘురా మిరెడ్డి, వెంకట సుబ్బారావు, మణి ప్రసాద్, దినేష్ రెడ్డి, ప్రభాకర రెడ్డి, రాఘవయ్య, సింగారావు తదితరులు ఉన్నారు.

## నవతరం పార్టీ అధ్యక్షులను కలిసిన టీడీపీ నేత గుత్తా ప్రసాద్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: నవతరం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ను తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా యువ నాయకుడు గుత్తా ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పట్టణంలో గల నవతరం పార్టీ జాతీయ కార్యాలయం నందు గురువారం ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పై చర్చించారు. అనంతరం నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పనిచెస్తున్న గుత్తా ప్రసాద్ తనకు ఎంతో ఆప్తుడు అన్నారు. పార్టీలకి అతీతంగా సాన్నిహిత్యం కొనసాగుతుందని ,గుత్తా ప్రసాద్‌కు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంద న్నారు, భవిష్యత్తులో ప్రసాద్ రాజకీయంగా ఎదుగుతూ ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంశిస్తున్నట్టు సుబ్రమణ్యం తెలిపారు. ప్రసాద్ తో పాటుగా , అతని మిత్రబృందం తెలుగుదేశం పార్టీ నాయకులు , పావులూరి మహేష్ , జల్లెడ నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావును అభినందించిన అంజిరాజు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ స్టేట్ కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా స్థానిక బిజెపి నాయకులు పరాంకుసం శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం బిజెపి పూర్వం కిసాన్ మోర్చ్ జిల్లా అధ్యక్షులు అంజిరాజు ఆయనను అభినందించారు. ఈ సందర్బంగా అంజిరాజు మాట్లాడుతూ కష్టపడేవారికి బీజేపీలో తప్పక ఉన్నత పదవులు లభిస్తాయన్నారు. పరాంకుసం శ్రీనివాసరావు పార్టీకి అందించిన సేవలను అంజిరాజు వివరించారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మదర్ థెరీసా సేవా సమితి గౌరవాధ్యక్షులు జక్కిరెడ్డి మర్రెడ్డి, సేవా సమితి సభ్యులు మోరా భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని గ్జేవియార్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పదివేల రూపాయల విలువైన క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమము నకు మదర్ థెరీసా సేవా సమితి అధ్యక్షులు కసిరెడ్డి శాంతిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు మదర్ థెరీసాను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేవచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.సి.యం. చర్చి ఫాదర్ రెవరెండ్. కొమ్మారెడ్డి రఫేల్ రెడ్డి, ఎంఈఓ వేముల నాగయ్య పాల్గొని మాట్లాడుతూ మదర్ థెరీసా చేసిన సేవలను కొనియాడుతూ సమాజం లోని ప్రతి ఒక్కరూ భాధ్యతతో సమాజ సేవ చేయటానికి పునరంకితం కావాలని ,బడుగు బలహీన వర్గాలకు ఆపన్న హస్తం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరీసా సమితి ప్రధాన కార్యదర్శి



విజే ఫ్రాంక్లిన్, సభ్యులు తుమ్మా మర్రెడ్డి,ముత్యాల పాపిరెడ్డి, జక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బొబ్బా నాగిరెడ్డి, చామకూర జయ భారత్ రెడ్డి, మోరా భాస్కరరెడ్డి,గాదె కిరీటిరెడ్డి, యరబోతుల కొండలు,కొణతం ఈశ్వరరెడ్డి, ఎల్.ఐ.సి.బ్రహ్మారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు క్రాంతి చంద్రకుమార్, బాల నరశింహరాజు, రవికుమార్, శ్రీనివాసాచారి, అనిత, జయరాజ్,రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు మాగులూరి: అర్తిమల్ల రమేష్

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మాతృభూమిపై ఉన్న అభిమా నం ఆసక్తితో నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలకు అండగా నిలుస్తూ విద్య, వైద్యం కోసం కృషి చేస్తూ తన దాతృత్వాన్ని చాటుతున్న ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ ప్రస్థానం ఎందరికో ఆదర్శనీయమని జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు . భాను ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు (43)పెదకూరపాడు లోని ఫౌండేషన్ కార్యాలయంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.... ఎంబీఏ విద్యార్థి పెరుమాళ్ళపల్లి మని షా, బీటెక్ విద్యార్థి శివాలశెట్టి వెంకయ్య స్వామి లకు లాప్టాప్ లో అందించారు... 75 ఏళ్లూ రు పెదకూరపాడు



జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షల సంబంధించి స్టడీ మెటీరియల్ అందించారు... అమరావతిలో ఐటిఐ కళాశాల విద్యార్థి జెర్రిపోగు నాగేంద్రబాబుకు పదివేల ఉపకార వేతనం, మల్లాది గ్రామంలో బతుకుతెరువు కోసం స్వామికి తోపుడు బండి ని ఫౌండేషన్ ప్రతినిధులు అందించారు...ఎన్ఆర్ఐ గా ఉండి జన్మస్థలంలో పేద విద్యార్థులను ఆదుకుంటూ ఉచిత మెడికల్ క్యాంపులు పెడుతూ మానవత్వం చాటుకుంటున్న మంచి మనిషి మాగులూరి భాను అని నేతలు బెల్లంకొండ రాంగో పాత్రావు, వడ్లమూడి అప్పా రావు, గల్లా బాబు, మద్దినేని సత్యం, ముంతాజ్, జాగర్లమూడి రఘు, వెల్లలచెరువు సురేష్, మాగులూరి ఫౌండేషన్ ప్రతినిధులు మాగులూరి కృష్ణారావు , కుంచనపల్లి కిరణ్, సిద్దయ్య, కొండవీటి ప్రసాద్ లు భాను ప్రకాష్ సేవలను కొనియాడారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

వెల్దుర్తి, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన వెల్దుర్తిలో డీపీఎం అమలాకుమారి ఆదేశాల మేరకు అడిషనల్ డిపిఎం వి ప్రేమరాజు ప్రకృతి వ్యవసాయంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడిపిఎం విజయవాడ ప్రేమ రాజు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ప్రకృతి వ్యవసాయం ఒక విభాగమని, రసాయన ఎరువులు పురుగు మందులు వాడటం వలన వాతావరణం కాలుష్యం అవుతుందని, తద్వారా భూమి సారవంతం తగ్గిపోయి భూమిలో ఉత్పాదక శక్తి కోల్పోతుందని ఆయన అన్నారు. భూమిని జీవంలోకి నింపే క్రియలో భాగంగా ప్రకృతి వ్యవసాయంతో గో ఆధారిత ఎరువులు ప్రకృతిలో లభించే ఆకుల ద్వారా పురుగు మందులు తయారు చేయడం జరుగుతుందన్నారు. భూమిని ఎప్పుడూ ఆకులతో కప్పి ఉంచడం వలన భూమిలో ఉండే కోటానుకోట్ల సూక్ష్మజీవులు సారవంతాన్ని పెంచుతాయని ఆయన తెలిపారు. మాచర్ల



డివిజన్లో ప్రకృతి వ్యవసాయ తయారీ మందుల కేంద్రాలు దుర్గి, అడిగోప్పల, చింతలతండా, ధర్మవరం, దైద గ్రామాలలో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ మందులతో పండించిన పంటల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.ప్రకృతి వ్యవసాయ పంటల ద్వారా క్యాన్సరు,బిపి, షుగర్ వ్యాధులను నివారించవచ్చుని అడిషనల్ డీపీఎం విజయవాడ ప్రేమ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్చార్జి మేరీ, చిరంజీవి, వినోద,నాగరాజ, ఐసి ఆపిలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త మృతి

- నివాళులు అర్పించిన మర్రి



నాదెండ్ల, మేజర్‌న్యూస్ మండలంలోని సంకురాత్రిపాడు గ్రామంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కోసనా వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి మృతి చెందారు. వీరు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ గురువారం సంకు రాత్రిపాడు గ్రామంలోని వారి నివాసం వద్దకు వెళ్లారు. వెంకటేశ్వర్లు బౌతికఖాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేసారు. ఆయన వెంట పలువురుపార్టీనాయకులు,కార్యకర్తలు వున్నా రు.

## జనసేన తోటతో గుత్తా ఆత్మీయ కలయిక



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: తన చిన్ననాటి మిత్రుడు జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజా రమేష్ ను పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకులు గుత్తా ప్రసాద్ ఆత్మీయంగా కలుసుకున్నారు. ముందుగా చిలకలూరిపేట లోని జనసేన పార్టీ కార్యా లయం నందు గురువారం పల్నాడు జిల్లా టిడిపి నాయకుడు గుత్తా ప్రసాద్ తన మిత్రబృందంతో కలిసి తోటి మిత్రుడు నేడు జనసేన పార్టీ సమన్వయకర్తగా సేవలందించడం అభినందించదగ్గ విష యమని రాజా రమేష్ ను ఘనంగా సత్కరించుకుని పలు రాజకీయ విషయాలు చర్చించారు. రాజకీయాలు పార్టీలు వేరైనాప్పటికీ ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రజలందరికీ సుభిక్షమైన పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి ముందుకు సాగి నవనిర్మాణ పాలన వచ్చేందుకు కృషి చేయాలని చిన్ననాటి మిత్రులు జనసేన పార్టీ సమ న్వయ కర్త రాజా రమేష్, టిడిపి యువ నాయకుడు గుత్తా ప్రసాద్ ప్రజలకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,పావులూరు మహేష్, జల్లెడ నాగేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్ పాస్‌లు పంపిణీ



మాచర్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని వంద మంది దివ్యాంగులకు మాచర్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బస్ పాస్ లను అందజేశారు. క్లబ్ సభ్యులు తుమ్మల సత్యప్రసాదు జన్మదినాన్ని పురస్కరించుకుని వారికి బస్సు పాసులు అందజేయడం జరిగింది. ఆ ఖర్చు అయ్యే 10 వేల రూపాయలను ప్రసాదు ఆర్.టి.సి అధికారులకు చెల్లించారు. రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టరు రామకోటయ్య మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా వంద మంది పేదలకు బస్సు పాసులను ఉచితంగా అందజేయడం ఎంతో హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శులు చిన్ని సత్యనారాయణ, పటాన్ నాగుర్వలి, క్లబ్ ప్రతినిధులు శంకర్ నరసింహరావు, రామమూర్తి, ఎల్.ఐ.సి బిక్షాలు నాయక్, సిహెచ్ వెంకటేశ్వరరెడ్డి, ఆచారి, బాలూనాయక్ తదితరులు పాల్గోన్నారు.

## పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ పర్యటన



మాచర్ల, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవ ర్గం ఇన్చార్జి డాక్టర్ ఉ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురు వారం కెపి గూడేం, కండ్లకుంట,గుండ్లపాడు గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు పర్యటించారు. ఈ సంద ర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సాగునీటి కోసం మండల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని మండల రైతుల చిరకాల వాంఛ వరికిపాడిశెల ఎత్తిపోతల సాగునీరు సమస్యలు పరిష్కారం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అని అన్నారు. ఈ పర్యటనలో బీసీ సెల్ వంగపాడు నాగరాజు, పెనపాటి రమేష్ గజ్జల చెన్నకేశవ, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం వేడుకలు




పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం 2005 దినోత్సవం గురువారం ప్రజా సంఘాల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పిడుగురాళ్ల ఐలాండ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా సమాచార హక్కు చట్టం వర్ధిల్లాలి, సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం అని నినాదాలు చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ , తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ

గురజాల, మేజర్‌న్యూస్ : గురజాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రతి మధ్యంతర ఉత్తర్వుల పిటిషన్లపై రూ.20 స్టాంప్ విడిగా అంటించాలని అమలు జరుపుతున్నందుకు నిరసనగా న్యాయవాదులు గురు, శుక్రవారాలు విధులు బహిష్కరిస్తున్నట్లు తీర్మానం చేశారు. విధులు బహిష్కరించిన వారిలో అధ్యక్షులు షేక్ జానీ భాష, ఉపాధ్యక్షులు బట్టు సుందర జ్ఞానమ్మ, ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కత్తి చలమరాజు, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు దార్ల కిరణ్ దాస్, వేల్పుల గురు ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కాశీ విశ్వనాథం, శానంపూడి వెంకటేశ్వర రెడ్డి, ఏవి పూర్ణారెడ్డి, కే.హరి సత్యనారాయణ, మతిరాజుల వెంకటేశ్వర్లు, కర్ర చిన్న కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతుల పరిస్థితి అగమ్య గోచరం

### మాజీ శాసనసభ్యులు యరపతినేని



పిడుగురాళ్ళ టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైతాంగ పరిస్థితి దారుణంగా తయారైందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయటం వైసీపీకి పరిపాటయిందని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యరపతినేని మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన చేపట్టిన నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి అట్టడుగుకు చేరిందని అన్నారు. వైసీపీ నవరత్నాలతో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానానికి చేరుస్తామని ప్రగల్భాల్ పలికారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఉన్న పరిస్థితుల్లో ఏ రత్నము పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి దారుణంగా తయారైందని, ఖరీఫ్ సీజన్ కి సాగు నీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సాగునీటి విడుదలపై ఆ శాఖ ముందస్తు ప్రణాళికలు , ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతాం గానికి సూచనలు చేసే స్థితిలో కూడా వైసీపీ ప్రభుత్వం లేదన్నారు. గడ్డుకాలంలో ఆరుతడి పంటలను వేసుకోవాలని దానికి సంబంధించిన విధివిధానాలు ఆయా మంత్రులు, శాఖ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో రైతన్న సంసిద్ధులు చేయాల్సి ఉండగా అటువంటి అటువంటి చర్యలేమి తీసుకున్న దాఖలాలు లేవన్నారు. అలాగే నియోజకవర్గంలో పోలింగ్ బూతుల మార్పుపై స్థానిక ఎమ్మెల్యే పెత్తనం తగదని అన్నారు. పోలింగ్ బూత్ ల విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని గత నెలలోనే కోరడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా ప్రజలకు అందుబాటులో ఉన్న పోలింగ్ బూతులను వైసిపి వాళ్లు తమకు అనుకూలమైన ప్రాంతాల్లో పెట్టుకునేందుకు మార్పులు చేస్తున్నారన్నారు. వైసీపీ కక్ష సాధింపు చర్యలను రాష్ట్రంతో పాటు దేశం మొత్తం చూస్తుంది అన్నారు. ఆధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి వైసిపి ప్రభుత్వం పైశాచికానందాన్ని పొందుతుందని అన్నారు. ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న అందుకే ప్రతిపక్షాలపై దాడులు అక్రమ కేసులు పెడుతున్నారు అన్నారు . వైసిపి అరాచక పాలనపై రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అంటూ ఎదురుచూస్తున్నారు అన్నారు. ఈ ప్రభుత్వానికి మరో మూడు , నాలుగు నెలలు మాత్రమే ఉందని , రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకుల అక్రమాలను వెలికి తీస్తామని, వాళ్లు కచ్చితంగా జైలుకి వెళ్లడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి నాగేశ్వరరావు, తురక వీరస్వామి, పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే సీఎం జగన్ లక్ష్యం: ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని పెట్టినట్లు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, గురువారం రొంపిచర్ల మండలంలోని మాచవరం గ్రామంలోని ఎంపియుపి స్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకాన్ని ఆయన ప్రారంభించారు, సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ప్రజల ముంగిటకు వెళ్లి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్ గొప్ప గొప్ప నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు, రాష్ట్రంలోని 15 వేల సచివాలయాల్లో జగనన్న సురక్ష ఆరోగ్యం కార్యక్రమం విజ యవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రతి అనారోగ్య సమస్యకు పరిష్కారం చూపి అవసరమైతే ఆరోగ్యపరీక్షలకు వైద్యశాలలకు పంపించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ఆశ వర్కర్లు, వాలంటరీలు, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

# రవ్వారం గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'



నూజెండ్ల మేజర్‌న్యూస్: ప్రజారోగ్యానికి భరోసా-జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని రవ్వారం గ్రామం సచివాలయలోని హెల్త్ సెంటర్ల పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని హెల్త్ క్యాంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి, ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం, మందులు అందించడంతో పాటు సలహాలు సూచనలు కూడా ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వం నుండి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సాయం చేసినా కూడా ఆరోగ్యం విషయాల్లో చిన్న కుటుంబాలు మెరుగైన వైద్యం చేయించుకోలేక పోతున్నాయని, అలాంటి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష చాలా మంచి కార్యక్రమని తెలిపారు. ఖచ్చితంగా మనమంతా కలిసికట్టుగా పనిచేసి ప్రజలందరికీ కూడా మరింత ఉపయోగపడేలా ఉంటుందని, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరి ఆరోగ్యానికి రక్షగా ఉండబోతుందని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ అర్జున్ నాయక్, డాక్టర్స్ పుష్పేంద్ర కుమార్,కె. మాల కొండయ్య, నాగార్జున రెడ్డి, పార్వతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాల్ రెడ్డి,మండల కన్వీనర్ నక్క నాగిరెడ్డి, ఎమ్మెస్ ఎం ఈ డైరెక్టర్ తలారి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి చిట్టి బాబు, ఏ ఎన్ ఎం లు ఆశా వర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తరచుగా నేత్ర పరీక్షలు చేయించుకోవాలి



నరసరావుపేట,మేజర్‌న్యూస్: ప్రతి ఆరు నెలలకు ఒకసారి నేత్ర వైద్య పరీక్షలు చేయించుకోవాలని నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం రామలింగారెడ్డి తెలిపారు, గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా మాక్స్ విజన్ నేత్ర వైద్యశాల నందు ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ నెలలో రెండవ గురువారం ను ప్రపంచ అందత్వ నివారణ సంస్థ అక్టోబర్ నెలలో వచ్చే రెండవ గురువారమును మీ కళ్ళని ప్రేమించండి. అనే నినాదంతో ప్రపంచ దృష్టి దినోత్సవంగా ప్రకటించి నట్లు తెలిపారు. దేశంలోని చిన్నపిల్లలలో 50% వరకు దృష్టిలోపం ఉన్నట్లు తెలి పారు. ప్రతిరోజు పిల్లలను రెండు మూడు గంటలు సూర్యరశ్మిలో ఆడుకునేలా ప్రోత్సహించాలని సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని జాగ్రత్తలు తెలిపారు ఆకు కూరలు! ఆకు కూరలు క్యారెట్ కోడిగుడ్లు పాలు చేపలు లాంటి పోషకాహారాలు పిల్లలకు అందించి ఫాస్ట్ ఫుడ్ ఐస్ క్రీములకు దూరంగా ఉంచాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. చెంచు రెడ్డి, డాక్టర్ ఏ.శాంతి శ్రీ ,డాక్టర్ జి.షాలిని పాల్గొన్నారు.

# 30వ రోజుకు చేరుకున్న టీడీపీ రిలే దీక్షలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబు ను స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' పేరిట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 30వ రోజుకు చేరుకున్నాయి, దీక్షా శిబిరంలో నియోజకవర్గ మాజీ రేషన్ డీలర్లు దీక్షలో కూర్చున్నారు,జనసేన, సీపీఐ, సీపీఎం,జై భీమ్ పార్టీ,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని, 'బాబుతో నేను' బోర్డు పై సంతకాలు చేసి సంఘీభావం తెలి పారు. నరసరావుపేట నియోజకవర్గంలో చంద్రబాబు జైలు నుంచి త్వరగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ, ఆలయాల్లో పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా??చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆధారాలు లేకుండా చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారంటూ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి వైసీపీ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని డా??చదలవాడ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు కొల్లి బ్రహ్మయ్య, వేల్పుల సింహాద్రి యాదవ్,మన్నాన్ షరీఫ్,బొడ్డపాటి పెరయ్య,బండారుపల్లి విశ్వేశ్వరరావు, కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవీంద్ర,సీపీఐ నాయకులు కాసా రాంబాబు,జాన్ సైదా,వసంత యల మంద,కొల్లి నరసింహారావు,పెరికల రాయప్ప,కంద్రతి సాంబ య్య,సికినం అమర్నాథ్, బంగారం,ముచ్చు వీర య్య, మహేష్,తుబటి వెంకట్రావు,మదీనా ఖాజా, బుజ్జి,మాబు, సుభాని,,షరీఫ్, ఖలీల్,రాఫీద్దీన్, సయ్యద్ బాషా,బషీర్,ఖాసీంపీరా, రఫీ,మీరవాలి,షరీఫ్, దరియ వాలి,యర్రంశెట్టి నరహరి, తులసి రావు,గట్టినేని చంద్ర మౌళి,నల్లపాటి సూర్యనారాయణ, కరీముల్లా, అద్దేపల్లి కృష్ణ,ఓర్స హనుమయ్య,గద్దె బ్రాహ్మాయ్య, తుమతి రాధా, నూతలపాటి శ్రీనివాసరావు,బొప్పూడి శ్రీనివాసరావు,గుత్త శ్రీనివాసరావు,జుజ్జురి సురేంద్ర,పాలపాడు శ్రీను, రాజు,దుర్గ గణేష్,ఏ వి ఆర్,జంగాల వెంకటే శ్వర్లు, కావూరి శ్రీనివాసరావు,చల్లగుండ్ల హరికృ ష్ణ,అంకమ్మ చౌదరి,కాంతారావు,గడిపార్తి పాపారా వు,చింతల వెంకటేశ్వర్లు,అత్తలూరి సాంబశివ రావు,నల్లపాటి తిరుపతయ్య, శారదా, లక్ష్మి,సైదమ్మా, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.





# పేదల శాశ్వత చిరునామా జగనన్నకాలనీ

**-పేదింటికల సాకారం.. అర్హతే ప్రామాణికం**
**-బడుగులకు జీవిత భరోసాగా ఇంటి నిర్మాణం**
**-రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు**
**-40వేల గృహాల ప్రారంభం, 9వేల నిర్మాణాలు పూర్తి**
**-జగనన్నకాలనీల నిర్మాణాల్లో భాగస్వాములైన నాయకులకు, అధికారులకు అభినందనలు తెలిపిన కలెక్టర్ లోతేటి**

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా, పేదింటికల సాకారమైంది. బడుగు, బలహీన, పేద వర్గాల శాశ్వత చిరునామాగా జగనన్న కాలనీ నిలిచిందని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలో ధూళిపాళ్ల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జెసి శ్యాం ప్రసాద్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ముందుగా జగనన్న కాలనీకి 27ఎకరాల భూమి భూములు ఇచ్చిన రైతులను అభినందిస్తున్నానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో జరుగుతుందని వివరించారు. ఐదులక్షల నివాసాలను ఈరోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్నారని దీనిలో భాగంగానే ధూళిపాళ్లలో కూడా సామూహిక గృహప్రవేశాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ధూళిపాళ్ళకాలనీ నిర్మాణంలో సహకరించిన నాయకులు రాయపాటి పురుషోత్తమరావు, అబ్బూరి వీరాంజనేయులు, దూళిపాళ్ల సొసైటీ చైర్మన్ శివన్నారాయణ లను వేదికపై అభినందించారు. నరసారావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఇంతటి సుందరమైన నిర్మాణాలకు, వనరులు, వస్తువులు కల్పన సమిష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. హైవే పక్కనే కాలనీ నిర్మాణం చేయటం అభినందనీయమన్నారు. నవంబర్ చివరిలోగా పేరేచర్ల - కొండమోడు హైవే పనులు ప్రారంభమవుతాయని ఆయన వివరించారు. కలెక్టర్ లో తేటి శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష పదివేల పట్టాలు మంజూరు చేయగా 40 వేల నివాసాలు ప్రారంభించారాణి, వాటిలో 9 వేలు పూర్తయ్యాయని, ఒక దూళిపాళ్లలోనే 300 కు పైగా నివాసాలు ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. 1130 పట్టాలు ఇక్కడ మంజూరు చేశామన్నారు. ఇల్లు నిర్మించడం తేలికే గాని ఒక కాలనీని నిర్మించడం అంటే చాలా కష్టమన్నారు. ధూళిపాళ్లలో భూమి కొనుగోలుకు రూ. 8.5 కోట్లు ఇక్కడ వసతులు, వనరులు, లెవెలింగ్, ఇతర నిర్మాణాలకు రూ. 14.5 కోట్లు వెచ్చించామని వివరించారు. అడిషనల్ కలెక్టర్ కల్పశ్రీ ,గృహ నిర్మాణ శాఖ పిడి వేణుగోపాల్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదె సుజాత నియోజకవర్గ ప్రజాప్రతినిధులు తదితరులు ప్రసంగించారు.

ముందుగా నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ళు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గృహ నిర్మాణాలు పూర్తయిన పలువురి లబ్ధిదారుల నివాసాలను ప్రారంభించారు.

కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ ,ఎంపీడీవో, పలు శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు ఒయాసిస్‌లో స్టెప్ ఇంటు ది బిన్
### విజేతలకు ఆపిల్ ఐఫోన్



పిడుగురాళ్ళ టౌన్,మేజర్‌న్యూస్ అక్టోబర్12: పల్నాడు ఒయాసిస్‌లో స్టెప్ ఇంటు దిబిన్ నూతన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రారంభించిన అతి తక్కువ సమయంలోనే ఒయాసిస్ యాజమాన్యం రకరకాల పేర్లతో మంచి ఆఫర్లను ప్రకటించి కస్టమర్ల ఆదరాభిమానాలను చూరగొంటున్నారు. కొత్తగా దసరాను పురస్కరించుకొని స్టెప్ ఇంటు ది బిన్ పేరుతో విజేతలకు ఆపిల్ ఐ ఫోన్ 14 ప్రో మాక్స్, ప్రెస్టేజ్ మిక్సర్, టైమెక్స్ వాచ్‌తో పాటు అదిరిపోయే మరో కొన్ని బహుమతులను కస్టమర్లను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పిడుగురాళ్ల టౌన్ సీఐ పీవీ ఆంజనేయులు పల్నాడు ఒయాసిస్ కు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి బంతి ఆటను ప్రారంభించారు. పల్నాడు ఒయాసిస్ యాజమాన్యం పలు రకాల పండుగలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఆఫర్లను పెట్టడం గొప్ప విషయమన్నారు. డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ను సీఐ అభినందించారు. తమ ఆహ్వానం మేరకు విచ్చేసిన సీఐ ఆంజనేయులును డాక్టర్ అశోక్ కుమార్ దుస్సాలువాతో సన్మానించి సత్కరించారు.

## ముఖ్యమంత్రి ఉలకరు...మంత్రి పలకరు....!!

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: కృష్ణా జలాలపై కేంద్రం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రయోజనాలకు శరాఘాతంగా మారి నీటి హక్కులకు భంగం కలుగుతున్నా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఇటు నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబుల నుంచి ఉలుకూ...పలుకూ లేదని జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఆరోపించారు. గురువారం సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రం నిర్ణయంతో రాయలసీమ సహా కృష్ణా పరివాహక ప్రాజెక్టుల పరిధిలో రైతులతో పాటు సాగునీటి రంగ నిపుణులు, ప్రజలు తీవ్ర ఆందోళనలు చెందుతున్నారని పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో అప్పర్ భద్రను కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందని దాని నిర్మాణానికి అవసరమయ్యే నీళ్లే లేవని ఏపీ ప్రభుత్వం అభ్యంతరం చెబుతున్నప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల సమయంలో ఏపీ వాదనలకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర డిమాండ్ అనుకూలంగా కృష్ణా జలాల పునః సమీక్షకు నిర్ణయం తీసుకోవడం సరైన విధానం కాదని అభిప్రాయం పడ్డాడు. ఈ రెండు నిర్ణయాలు రాష్ట్రానికి, పల్నాడుకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 5.12లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరిగిద్దని అధికారులు అంచనాలు వేయగా, కేవలం 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, ఇతర వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారని చెప్పారు.



అదేవిధంగా జిల్లాలో 1.40లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేయాల్సి ఉండగా కేవలం 30 వేలు ఎకరాల్లో, 1.20 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిద్దని అధికారు అంచనా వేయగా సుమారు ఐదు వేలు ఎకరాల్లో సాగు జరుగుతోందని వివరించారు. ఒక్కొక్క తీవ్ర వర్షా బావ పరిస్థితులు మరొక పక్క సాగుకు సాగర్ నీరు విడుదల చేయకపోవడంతో ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గుతూ ఉందన్నారు. ఇది ఇలా ఉంటే కేంద్రం కృష్ణా జలాల పంపిణీలో తీసుకున్న నిర్ణయం రాష్ట్రంతో పాటు పల్నాడు జిల్లా వాసులు మరింత ఇబ్బంది పడాల్సి వస్తుంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, మంత్రి బ్రీజేష్ కుమార్ ట్రైబ్యునల్ నూతన విధానాలపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు.

సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్‌రావు, నాయకులు మహంకాళి వెంకట్రావు, జడ కమల్ కుమార్, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రాజు పాల్గొన్నారు.



## బాబుతో నేను సైతం .. జనంతో మమేకం
### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి

పెదకూరపాడు మేజర్‌న్యూస్: అచ్చంపేట మండలం రోకరి గుంటపాలెం గ్రామ మాజీఉపసర్పంచ్ చింతకాయల నాగేశ్వరరావు 65సం॥లు అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక గాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకుడు చింతకాయల నాగేశ్వరావు అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి అన్నారు, వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన అన్నారు. అనంతరం బాబుతో మేము సైతం అనే కార్యక్రమాన్ని బీసీ కాలనీలో ప్రారంభించి, జనంతో మమేకమై జగన్ కక్షపూరితమైన ఆలోచనతో చంద్రబాబుని అక్రమముగా అరెస్టు చేయించి సునకా ఆనందం పొందుతున్నారని ఆయన ధజమెత్తారు. స్కిల్ డెవలప్మెంట్ లో 3 లక్షల మందికి శిక్షణ ఇచ్చి అందులో 80 వేల మందికి ఉద్యోగ అవకాశాలు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుది అని ఆయన అన్నారు. గ్రామంలో బాబుతో నేనే కరపత్రాలు పంచి, రచ్చబండ మీద సమావేశమై జగన్‌రెడ్డి చంద్రబాబుపై అక్రమ అరెస్టు గురించి, అక్రమాల అవినీతి గురించి బాబుతో నేను కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు గతంలో మనం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్ల మేకల వెంకటేశ్వర్లు గ్రామకమిటీ అధ్యక్షులు సిద్ది వీరరాఘవయ్య 3 క్లస్టర్ ఇంచార్జి బత్తుల శ్రీనివాసరావు జనసేన అధికార ప్రతినిధి దేవి శెట్టి అనంతరామయ్య స్వామి పొన్నేకంటి శివయ్య సుబ్బారావు, సత్యనారాయణ ఆదేయ్య బత్తుల వెంకట్రావు పొన్నేకంటి రవి పొన్నేకంటీ శ్రీనివాసరావు షేక్ కాసుల తిరువయుపాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎస్ రద్దు కోరుతూ యూటీఎఫ్ కార్డ్ క్యాంపెయిన్

దాచేపల్లి,మేజర్‌న్యూస్: జిపిఎస్ రద్దు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దాచేపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం పోస్ట్ కార్డు క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ జిపిఎఫ్ రద్దు చేయాలని వేలాదిగా ఉత్తరాలు పంపే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినట్లు ఆయన తెలిపారు. యూటీఫ్ దాచేపల్లి మండల నాయకులు మాట్లాడుతూ అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ స్థానంలో ఓపి ఎస్ ప్రవేశ పెడుతుంటే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిపిఎస్‌ను రద్దు చేస్తానన్న హామీని మరచి ఆ స్థానంలో మరో జిపిఎస్‌ను ప్రవేశపెట్టడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల ఉద్యోగుల వేతనము నుండి కాంట్రిబ్యూషన్ వసూలు చేసే జిపిఎస్ పథకం వద్దని పాత పెన్షన్ విధానం కావాలని తెలియజేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మెమో 57అనుసరించి సెప్టెంబర్ ఒకటి 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తయిన వారందరూ పాత పెన్షన్ కు అర్హులన్నారు.డీఎస్సీ 2003 ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రికి వారం రోజులలో వేలాది ఉత్తరాలను పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్



కుమార్,కోశాధికారి వి.వెంకట్రావు, సీనియర్ నాయకులు జి.శాంతరావు, మస్తాన్‌వలి, మోజేష్, వెంకటేశ్వర్లు నాగూల్ మీరా, కొండలు, సుధాకర్ రెడ్డి, సాగర్ బాబు, వేణుగోపాలరావు, లు పాల్గొన్నారు

# సొంతింటి కల నెరవేరిన వేళ



తాడికొండ మేజర్ న్యూస్: పేద బడుగు బలహీన వర్గాలకు నేడు సొంతింటి కల నెరవేరిందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ హెని క్రిస్టినాఅన్నారు మేడికొండూరు మండలం పేరిచర్ల గ్రామ సచివాలయ మూడులో గురువారం జగనన్న గృహప్రవేశాల కార్యక్రమం వైభవంగా జరిగింది ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి క్రిస్టినామాట్లాడారు పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్ష మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేయటం జరిగిందన్నారు ఇప్పటికే ఇరవై రెండు లక్షలు ఇల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఏడు లక్షల 40 వేల గృహాలు పూర్తి అవటం జరిగిందని గుంటూరు జిల్లాలో 30 వేల గృహాలు పూర్తి చేయటం జరిగిందని గుర్తు చేశారు కులమత పార్టీ భేదం లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కతర్ సురేష్ కుమార్ మాట్లాడుతూలబ్ధిదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అర్హత ఉండి లబ్ధి పొందని వారికోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని తద్వారా 11 రకాల సర్టిఫికెట్లను మంజూరు చేయటం జరిగిందన్నారు ఎమ్మెల్సీ లేళ్ల అప్పి రెడ్డి మాట్లాడుతూ పేదల తలరాతలను మార్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అన్నారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ట్రైనీ కలెక్టర్ కె స్వాతి హౌసింగ్ పీడీ వేణుగోపాల్ జడ్పిటిసి కందుల సిద్దయ్య ఎంపీపీ మన్నవ స్వప్న హౌసింగ్ అధికారులు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు

# పర్యావరణ హితానికి చెట్లు దోహదపడతాయి : వనమా



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర ఆధ్వర్యంలో "ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో" భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలోని 7వ మండలంలో రామనామ క్షేత్రం వద్ద ఉన్న భరత మాత విగ్రహం దగ్గర వివిధ గ్రామాల నుంచి సేకరించిన మట్టి కలిశాలతో 9 మొక్కలను నాటారు.అనంతరం వనమా మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీజీ పిలుపు మేరకు పవిత్ర మట్టిని సేకరించి పర్యావరణ హితంకోసం మొక్కలు నాటడం జరిగిందన్నారు.పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ప్రజారోగ్యం మెరుగు అవతు ఒదన్న సదుద్దేశంతో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టామని నరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విస్తారక్ రమేష్,మహిళా నాయకులు శ్రావణ కుమారి, అప్పిశెట్టి రంగా, భీమినేని చంద్రశేఖర్, పెరుమాళ్ళ పద్మనాభం, రాంబాబు, ప్రసాద్, సోషల్ మీడియా విభాగం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి గృహ సారథి షేక్ జానీ భాష ఆకస్మిక మృతి



**కుటుంబ సభ్యులను వైసీపీ నేతల పరామర్శ**



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం 27 వ వార్డు కు చెందిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, సచివాలయ గృహ సారధి షేక్ జానీ భాష గురువారం ఆకస్మికంగా మృతి చెందారు . పొన్నూరు స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య సూచనల మేరకు రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు షేక్ సైఫుల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి వారి గృహానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనమైన నివాళులు అర్పించారు. జానీ భాషా కుటుంబానికి ధైర్యాన్నిచ్చి పార్టీ అండగా ఉంటుందని అంత్యక్రియల నిమిత్తం షేక్ సైఫుల్ల షేక్ సైఫుల్ల 10 వేల రూపాయలు సహాయం అందించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ మొహమ్మద్ ,పట్టణ జే సి ఎస్ కన్వీనర్ అమెరినేని సాంబశివరావు, అంజుమన్ కమిటీ అధ్యక్షులు మాము తదితరులు కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. జానీభాషా కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్... పొన్నూరు పొన్నూరు పట్టణం 29వ వార్డుకు చెందిన షేక్ జానీ భాష (ఖాలు) గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో హఠాత్ మరణం చెందారు. సమా ఓచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ జానీ భాష పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పట్టణ టిడిపి అధ్యక్షులు అహ్మద్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫైరోజ్ ఖాన్,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం : కత్తెర సురేష్ కుమార్



తుళ్లూరు మేజర్ న్యూస్..జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం వంటిదని తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ చెప్పారు తుళ్లూరు మండలం వెలగపూడిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ క్యాంపు వలన ముందస్తుగా ఆరోగ్య సమస్యలను గుర్తించవచ్చు అని చెప్పారు వెలగపూడి ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో శ్రీరామ్ వందనం అనే వ్యక్తి పరీక్షలు చేయించుకోగా గుండెపోటు వచ్చే సూచనలు ఉన్నాయని వైద్యులు గుర్తించార నీ వెంటనే అతనిని చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు విజయవాడ తరలించారని తెలిపారు ఈ క్యాంపుల వలన చాలామందికి ప్రయోజనం కలుగుతుంది అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష వలన వందనం అనే వ్యక్తి ప్రాణాన్ని కాపాడినట్టేనని తెలిపారు మనందరం జగన్మోహన్ రెడ్డికి ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు ఆయన అందిస్తున్న సేవలు మరో రానివని చెప్పారు రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఏడు రకాల పరీక్షలు ఉచితంగా చేసి నెలకు సరిపడా మందులు అందిస్తున్నారని వెల్లడించారు పరీక్షలు నిర్వహించి వందనం అనే వ్యక్తి ప్రాణాలు కాపాడటానికి వైద్యులు తీసుకున్న చర్యలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు ఇటువంటి ముఖ్యమంత్రి మరల మనకు కావాలని ఆయన ఆకాంక్షించారు ప్రతి ఒక్కరు ఆయన గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నేత శృంగారపాటి సందీప్ చలివేంద్రం సురేష్ కొప్పుల శేషగిరి నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఎరువుల షాపులను తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారులు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎరువుల దుకాణాలలో గురువారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు షాపులను తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతానికి వరి పైరుకి కావాల్సిన యూరియా, పొటాష్ ఎరువులు అందుబాటులోనే ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఎరువులు ఎవరైనా డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. పొన్నూరు మండలంలోని అన్ని ఆర్బికేలలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. రైతు సోదరులు ఎవరు యూరియా గురించి పొటాష్ గురించి అలాగే ఇతర కాంప్లెక్స్ ఎరువుల నిల్వల గురించి భయపడవలసిన పనిలేదని మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య తెలిపారు.

# కంతేరులో జగనన్న ఆరోగ్య సురక్ష



తాడికొండ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కంతేరు గ్రామ హైస్కూల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది బిపి షుగర్ నరాలు జలుబు దగ్గు తలనొప్పి చర్మ వ్యాధులు గుండె మొదలైన వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త కత్తెరసురేష్ కుమార్ మాట్లాడారు పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు అందరూ ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి సర్పంచ్ బెజ్జం మహేష్ బాబు ఈ ఓ ఆర్ డి వెంకటేశ్వరరావు డిప్యూటీ తాసిల్దారు కే ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి రమేష్ వైద్యులు ఆశ వర్కర్లు అంగన్వాడీలు వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అప్పి రెడ్డితో సమావేశమైన కత్తెర దంపతులు



తాడికొండ మేజర్ న్యూస్: శాసనమండలి విప్ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి గురువారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించుకున్నారు ఈ సందర్భంగా శాసనమండలి విప్పుగా ఎన్నికైన అప్పిరెడ్డిని కత్తెర దంపతులు శాలువాలు పూలమాలలతో సత్కరించారు అదేవిధంగా ఇటీవల స్వల్ప అస్వస్థకు గురైన కత్తెర సురేష్ కుమార్ ను అప్పిరెడ్డి పరామర్శించి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు

# పొన్నూరులో మైనర్ బాలికపై వ్యక్తి లైంగిక దాడి

## పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలిక కుటుంబ సభ్యులు

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని సిద్ధి వినాయక నగర్ లో మైనర్ బాలికపై అదే పేటకు చెందిన 50 సంవత్సరాలు వయసు గల వ్యక్తి లైంగిక దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈనెల 7 వ తేదీ సాయంత్రం పొన్నూరు పొన్నూరు పట్టణంలోని సిద్ధి వినాయక నగర్ లో నివసిస్తున్న 11 సంవత్సరాల మైనర్ బాలికపై అదే కాలనీకి చెందిన బాలిక ఇంటి ప్రక్కనే అద్దెకు నివసిస్తున్న 50 సంవత్సరాల వ్యక్తి బాలిక ఇంట్లో కి ప్రవేశించి లైంగిక దాడి చేసిన ఘటన జరిగింది. మైనరు బాలిక అమె కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారు. నిందితునిపై కేసు నమోదు చేసి పరారీలో ఉన్న ముద్దాయి కొరకు పొన్నూరు అర్బన్ సీఐ ఎండి కాజా అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని లైఫాక్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో భరత్ కుమార్ రెడ్డి కోరారు. గుంటూరు నగర శివారు చౌడవరం కల్లం ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ చివరి సంవత్సరం విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం అన్ని రంగాల్లో సైబర్ నేరాలు పెరిగిపోయాయని విద్యార్థులు వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కల్లం కళాశాల డైరెక్టర్ ఉమామహేశ్వర రెడ్డి, ప్రిన్సిపాల్ బిఎస్ బి రెడ్డి, సిఎస్ఇ విభాగాధిపతి రాజీవ్ జట్సన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక రైతులకు, నిరుద్యోగులకు ప్రోత్సాహం

## కోటి రూపాయల ప్రాజెక్ట్‌కు రూ.50లక్షల సబ్సిడీ

గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలోని ఔత్సాహిక రైతులు, నిరుద్యోగులు జాతీయ లై వ్ స్టాక్ మిషన్ ద్వారా రుణాలు పొందవచ్చునని , గొర్రెలు మేకలు కోళ్ళ పెంపకము పై దృష్టి సారించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్.జె.పి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు .గురువారం గుంటూరు లోని కొత్తపేట పశువైద్యశాలలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యములో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా ఎంటర్ ప్రెన్యూవర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో భాగముగా ఔత్సాహిక రైతులకు, నిరుద్యోగులకు , జీవాల పెంపకందారులకు జిల్లా స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకములో గొర్రెలు, మేకల పెంపకం, కోళ్ళు , పందుల పశుగ్రాస , దాణా తయారీ లో శాస్త్రీయ యాజమాన్య పధతులను పాటించడం ద్వారా అసంఘటితముగా ఉన్న పశుసంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకువచ్చి పాలు, గ్రుడ్లు , మాంసం ఉత్పత్తిని పెంచి, వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ గొర్రెల మరియు మేకల సహకార సమాఖ్య చైర్మన్, గన్నేరు ప్రకాశం యాదవ్ గారు వివరించారు.ఈ మిషన్ ద్వారా గ్రామీణ స్థాయిలో పాలు, మా%శీ%సం మరియు గ్రుడ్ల ఉత్పత్తిని పెంచుకుని అధిక ఆదాయం పొందడం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధిని కల్పించి సుస్థిరతను, ఆతనిర్భారతను సాధించవచ్చని జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్, బూడిద సైదులు పేర్కొన్నారు. అనుభవం గల పశుపోషకులు రైతు ఉత్పాదక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, జాయింట్ లయబిలిటీ గ్రూపులు,సెక్షన్-8 కంపెనీల నుండి అర్హతను బట్టి లబ్ధిదారుల ఎంపిక విధానం జరుగుతుందని జాయింట్ డైరెక్టర్ , స్పెషల్ ఆఫీసర్, విజయవాడ, డాక్టర్. ఆర్.చిన్నయ్య గారు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక విధానము, సబ్సిడీ విడుదల చేయు విధానము గురించి .మహిపాల్ రెడ్డి, ఎల్.డి.ఎం , మరియు . శరత్ బాబు, నాబార్డ్, డి.డి.ఎం, గుంటూరు వివరించారు. జిల్లాలోని లోని ఔత్సాహిక రైతులు, నిరుద్యోగులు ఈ అవకాసాని సద్వినియోగం చేసుకొనవలసినదిగా వెంకట్ రావు, చైర్మన్, డిస్ట్రిక్ట్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమము లో పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు కేదారేశ్వర్ రావు, ఎం.రత్నజ్యోతి, , జిల్లాలోని సహాయ సంచాలకులు మరియు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి నేతలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు




పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పిలుపు మేరకు చేబ్రోలు మండలం శేకూరు పాలెం గ్రామంలో చర్చిల్లో టిడిపి నాయకులు గురువారం ప్రార్థనలు చేశారు. చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడిలా త్వరగా బయటికి రావాలి అని, సైకో ప్రభుత్వం పోయి ..సైకిలు ప్రభుత్వం రావాలి..అని కోరుకుంటూ వ్యవస్థలను భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగబద్ధంగా నడిచే విధంగా చూడాలని వినతి పత్రం ఇచ్చి లూధరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం కొంతసేపు నిరసన ప్రదర్శన చేశారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, శేకూరు,శేకూరు పాలెం గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా స్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని అపహ స్యం చేస్తూ.. వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గపు పరిపాలనను రాష్ట్ర ప్రజలు ఓర్చుకునే స్థితిలో లేరని తిరుగుబాటు తప్పదని అన్నారు. అఖండ భారతావనికి, ప్రజాస్వామ్య రుపొన్నిచ్చి, రాజ్యాంగమనే ఆయుధాన్ని ప్రజల చేతికి అందించి దేశ సమగ్రతను కాపాడి, దేశంలోని ప్రజలకు రాజ్యాంగ హక్కులను కల్పించిన దైవ సమానులు డా.బి.ఆర్ అంబేద్కర్ ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడాలని ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాపాడటానికి మళ్ళీ పుట్టాలని వేడుకొంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామ రాజు, ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ, మాజీ ఎంపీటీసీ బండ్లమూడి జ్యోతి కుమార్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గిరబోయిన బసవ శివశంకర్, జిల్లా రైతు సంఘ కార్యదర్శి వెంకట్రావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఉయ్యూరు నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్య నిర్వాణ కార్యదర్శి నెమలికంటి మోహన్ రావు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కట్టా రవీంద్ర, శేకూరుపాలెం వార్డ్ మెంబర్ నెమలికంటి చందు, నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి తాటి శంకర్, మండల రైతు కమిటీ కార్యనిర్వాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కొలకలూరు విజయ్, మండల శ్రీరంగపురం గ్రామ మాజీ సర్పంచ్ వెలినేని వెంకటసుబ్బయ్య, వడ్లమూడి యూనిట్ ఇంచార్జ్ అద్దంకి రాము, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పాలపర్తి సుబ్బారావు, సీనియర్ నాయకులు వాసిరెడ్డి శివలింగ ప్రసాద్, ఎద్దు సోంబాబు, సుబ్బారావు ఎద్దు సంగీతరావు, ఆవుల రాజశేఖర్, వాకా వరదరాజులు, మొర్లా చిట్టి బాబు,మల్లాల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరింది - కత్తెర హెని క్రిస్టినా

మేడికొండూరు, మేజర్ న్యూస్: పేద బడుగు బలహీన వర్గాలకు నేడు సొంతింటి కల నెరవేరిందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అన్నారు మేడికొండూరు మండలం పేరిచర్ల గ్రామ సచివాలయ మూడులో గురువారం జగనన్న గృహప్రవేశాల కార్యక్రమం వైభవంగా జరిగింది ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి హెని క్రిస్టినామాట్లాడారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్ష మందికి ఇళ్ళ స్థలాలను మంజూరు చేయటం జరిగింద న్నారు. ఇప్పటికే ఇరవై రెండు లక్షలు ఇల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఏడు లక్షల 40 వేల గృహాలు పూర్తి అవటం జరిగిందని గుంటూరు జిల్లాలో 30 వేల గృహాలు పూర్తి చేయటం జరిగిందని గుర్తు చేశారు. కులమత పార్టీ భేదం లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూలబ్ధిదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అర్హత ఉండి లబ్ధి పొందని వారికోసం



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకురావడం జరి గిందని తద్వారా 11 రకాల సర్టిఫికెట్లను మం జూరు చేయటం జరిగింద న్నారు. కార్యక్రమం లో ఎమ్మెల్సీ లేళ్ల అప్పి రెడ్డి మాట్లాడుతూ పేదల తలరాతలను మార్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అన్నారు. కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ట్రైనీ కలెక్టర్ కె స్వాతి హౌసింగ్ పీడీ వేణుగోపాల్ జడ్పిటిసి కందుల సిద్దయ్య ఎంపీపీ మన్నవ స్వప్న హౌసింగ్ అధికారు లు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆంధ్ర క్రికెట్ సంఘం ( ఏసీఏ) ఆధ్వర్యంలో వినూ మాన్కడ్ ట్రోఫీ మ్యాచ్ లు ప్రారంభం



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి అంతర్జాతీయ స్టేడియంలో బాలుర అండర్ - 19 అంతర్ రాష్ట్ర టోర్నమెంట్ మ్యాచ్ లు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి మ్యాచ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో ఢిల్లీ, మహారాష్ట్ర, బెంగాల్, మేఘాలయ, హైదరాబాద్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల జట్లు తలపడనున్నాయి. ఈ ఆరు జట్లుతో రోజుకి మూడు మ్యాచ్ లను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా మొదటి మ్యాచ్ లో హైదరాబాద్, ఉత్తరాఖండ్ జట్లు తలపడ్డాయి. రెండో మ్యాచ్ మూలపాడు సమీపంలో ఉన్న డివిఆర్ గ్రౌండ్ వేదికగా మహారాష్ట్ర, ఢిల్లీ జట్లు తలపడ్డాయి. అలాగే మూడో మ్యాచ్ మూలపాడు సమీపంలో ఉన్న సిపి గ్రౌండ్ లో బెంగాల్ , మేఘాలయ జట్లు తలపడ్డాయి.

**మొదటి మ్యాచ్.**

మంగళగిరి సమీపంలో ఉన్న ఎ సి ఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా మొదటి మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు ఉత్తరాఖండ్ జట్టు తలపడ్డాయి. మొదటగా టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ ఎన్నుకొని బరిలోకి దిగింది. గడిచిన 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 345 పరుగులు చేసి 77 పరుగుల తేడాతో విజయం సాధించింది. హైదరాబాద్ జట్టు బ్యాట్స్ మ్యాన్లు ఎ.అవినాష్ 70 బంతుల్లో 8సిక్సు,14 ఫోర్లు తో 128 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేశాడు. అలాగే ఆరోన్ జార్జ్ 77 బంతుల్లో 60 పరుగులు చెయ్యగా,ఎం.ఎస్ కార్తికేయ 34 బంతుల్లో 55 పరుగులు చేసి ఇద్దరు అర్థ సెంచరీలు సాధించారు.ఉత్తరాఖండ్ బౌలర్ అఫర్ ఖాన్ 10 ఓవర్లలో 47 పరుగులు ఇచ్చి 4 వికెట్లను కైవసం చేసుకున్నాడు.బ్యాటింగ్ బరిలోకి దిగిన ఉత్తరాఖండ్ జట్టు 47.4 ఓవర్లలో 268 పరుగులు చేసి ఆల్‌ఔట్ అయ్యింది.

**రెండో మ్యాచ్.....**

రెండో మ్యాచ్ మూలపాడు సమీపంలో ఉన్న డివిఆర్ గ్రౌండ్ వేదికగా మహారాష్ట్ర,ఢిల్లీ జట్లు తలపడ్డాయి. మొదటగా టాస్ గెలిచిన మహారాష్ట్ర జట్టు బ్యాటింగ్ ఎన్నుకొని బరిలోకి దిగింది.గడిచిన 50 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి 316 పరుగులు చేసి 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. మహారాష్ట్ర జట్టు బ్యాట్స్ మ్యాన్లు కిరణ్ చోర్మెల్ 97 బంతుల్లో 4సిక్సు,8ఫోర్లు తో 105 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేశాడు.అలాగే దిగ్విజయ్ పాటిల్ 44 బంతుల్లో 49 పరుగులు చెయ్యగా,కె.అనురాగ్ 49 బంతుల్లో 43 పరుగులు చేసి ఇద్దరు అర్థ సెంచరీలకు చేరువలో మిగిలిపోయారు.ఢిల్లీ జట్టు బౌలర్ దివన్ష్ రావత్ 10 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చి 2 వికెట్లను కైవసం చేసుకున్నాడు.బ్యాటింగ్ బరిలోకి దిగిన ఢిల్లీ జట్టు 49 ఓవర్లలో 236 పరుగులు చేసి ఆల్‌ఔట్ అయ్యింది.

**మూడో మ్యాచ్.....**

మూడో మ్యాచ్ మూలపాడు సమీపంలో ఉన్న సిపి గ్రౌండ్‌లో బెంగాల్, మేఘాలయ జట్లు తలపడ్డాయి. మొదటగా టాస్ గెలిచిన బెంగాల్ జట్టు బ్యాటింగ్ ఎన్నుకొని బరిలోకి దిగింది.గడిచిన 50 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి 402 అధిక పరుగులు చేసి 346 పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. బెంగాల్ జట్టు బ్యాట్స్ మ్యాన్లు చంద్రన్ దాష్ 74 బంతుల్లో 5సిక్సు, 12ఫోర్లు తో 126 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేశాడు.అలాగే సయాన్ దేవ్ 106 బంతుల్లో 110 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేశాడు.సల్మాన్ అహ్మద్ 93 బంతుల్లో 73 పరుగులు చేసి అర్థ సెంచరీ పూర్తి చేశాడు.బెంగాల్ జట్టు బౌలర్ సౌరభ్ సింగ్ 6 ఓవర్లలో 0 పరుగులు ఇచ్చి 4 వికెట్లను కైవసం చేసుకొని మేఘాలయ జట్టు గెలుపుకి అడ్డుకట్ట వేశాడు. బ్యాటింగ్ బరిలోకి దిగిన మేఘాలయ జట్టు 35.2 ఓవర్లలో 56 పరుగులు చేసి ఆల్‌ఔట్ అయ్యి ఓటమి పాలయ్యారు.

# నారా లోకేష్ సహకారంతో ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

## స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ



మంగళగిరి, మేజర్ న్యూస్: ఉపాధి కోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలని, తన కాళ్ళపై తాను నిలబడాలన్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య తెలిపారు. మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 25వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 50 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య మాట్లాడుతూ గర్భిణులకు ఇచ్చే పౌష్టికాహారంలో పాము కళేభరం దారుణం అన్నారు. మహిళలు ఇంటి దగ్గరే ఉండి పని చేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ ఆసరా కల్పిస్తున్నట్లు తెలిపారు. టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో గురించి మహిళలకు వివరించారు. 18ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది బిడ్డలు చదువుకున్నా రూ.15 వేలు చొప్పున, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇంటింటికీ కుళాయి వంటి పథకాలు నిజంగా మహిళలకు వరాలే అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి మహిళలంతా సన్నద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంచికలపూడి వైష్ణవి, యలమంచిలి పద్మజ, వాసా పద్మ, అప్పల శాంతి, యర్రంశెట్టి సునిత, దివి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఆవాసాలు



## ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని సీపీఎం డిమాండ్
## సీపీఎం పాదయాత్ర బృందం ఎదుట సమస్యల వెల్లువ

మంగళగిరి మేజర్ న్యూస్: గ్రామాల్లోని పేదలు ఎక్కడ నివాసం ఉంటుంటే అక్కడే వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. ఈ నెల 3వ తేదీ నుండి ప్రారంభమైన పాదయాత్ర 10వ రోజుకు చేరింది. చివరి రోజు నవులూరులో ప్రారంభమైన పాదయాత్ర బృందంపై పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను పాదయాత్ర బృందం దృష్టికి తీసుకువచ్చారు. పాదయాత్ర బృందం నకు సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు నాయకత్వం వహిస్తున్నారు. రూట్ మేనేజర్ గా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు వ్యవహరిస్తున్నారు. కాగా పాదయాత్ర మండలం లోని నవులూరు, బేతపూడి, కురగల్లు, నిడమర్రు లలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా నవులూరులో సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ నవులూరులో రోడ్ల వెంబడి, పోరంబోకు, చెరువుగట్లపై, ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేదలకు నివాస స్థలాలు కేటాయించాలని కోరారు. నివాసం ఉంటున్న ఇళ్లకు పట్టాలు లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. వారికి కనీస మౌలిక సదుపాయాలను కూడా కల్పించడం లేదన్నారు. మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత కుటుంబాలవారికి స్మశాన స్థలాలు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఖననం చేసేందుకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అధికార, ప్రతి పక్షాలు కేంద్రంలోని బిజెపికి వంత పాడడంలో ఉన్న శ్రద్ధ పేదల సమస్యలను పరిష్కరించడంలో లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్న పాలకులకు పట్టడం లేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి కృషి చేస్తుంటే వారికి కనీస వేతనాలను కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజలపై భారాలను విపరీతంగా మోపుతోందని పేర్కొన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ వంటి ధరలను రెట్టింపుకు రెట్టింపు చేసిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో గ్యాస్ ధర ను రూ.200 లకు తగ్గించి కంటి తడుపు చర్యలను ప్రారంభించిందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో అదనంగా 800 పెంచిన సంగతిని ఎవరూ మర్చిపోలేదన్నారు. బిజెపికి వ్యతిరేకంగా అధికార ప్రతిపక్షాలు నిలవకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను, హామీల అమలను కనీసం ప్రశ్నించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు బృందం దృష్టికి తీసుకువచ్చారు. నివాసం ఉన్నచోటే పేదలకు క్రమబద్ధీకరణ చేసి స్థలాల కేటాయించాలని ప్రభుత్వ జీవోలు ఉన్నప్పటికీ అమలకు నోచుకోవడం లేదన్నారు. దీనిని బట్టి పేదల పట్ల ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని పేర్కొన్నారు. ఇళ్లను వేసుకొని నివాసముంటున్న వారికి రెగ్యులర్ చేసి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కాల్వ కట్టల సుందరీకిరణ పేరుతో కాల్వకట్లపై నివసించే పేదల ఇళ్లను తొలగించేందుకు పూనుకున్నారని ఆయన విమర్శించారు. పేదలు కాల్వ కట్టల పై నివసిస్తున్నారని ఇరిగేషన్ అధికారులు ఇల్లు తొలగించాలని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. పేదల పై చెత్త పన్ను వేసి బలవంతంగా వసూలు చేయడం, కట్టకపోతే సంక్షేమ పథకాలలో కోత పెడతామని భయ పెట్టడాన్ని వారు ఖండించారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పేదల పక్షాన ఎర్రజెండా నిలబడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర చేస్తుందని ఆయన అన్నారు. సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలంతా ఐక్యంగా కలిసి రావాలని ఆయన అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు గేయాలను ఆలపిస్తూ, పాదయాత్రలో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎం. రవి, వై నేతాజీ ఎం భావన్నారాయణ వల్లభాపురం వెంకటేశ్వరరావు ఎస్ రామరాజు అత్తలూరు వీర వెంకయ్య నందూరి సురేష్ సుబ్బారావు బూరుగ వెంకటేశ్వర్లు, డి. వెంకట రెడ్డి, పిల్లలమర్రి బాల కృష్ణ, ఎం. బాగ్యరాజు, ఎం. బాలాజీ, దేవరకొండ శ్రీను, పద్మఎం. రాజముని, ఎం సిరిబాబు, జే. నవీన్ ప్రకాష్, కట్టెపోగు వెంకటేశ్వర్లు గైరబోయిన నాగేశ్వరరావు కట్టెపోగు నాగేశ్వరరావు, గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యా నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు చర్యలు

గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలోని పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన వృత్తి విద్యా నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఉపాధి, నైపుణ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి జిల్లాలో ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలో నైపుణ్యాల అధునీకరణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమలలో ఉపాధి అవసరాలకు అనుగుణంగా పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలో సంబంధిత పరిశ్రమల భాగస్వామ్యంతో విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ అందించేందుకు ఒప్పందాలు చేసుకోవాలన్నారు. కళాశాలలోని అన్ని బ్రాంచీల విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ కోసం పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు వారు అభ్యసిస్తున్న కోర్సులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలలో డిమాండ్ ఉన్న ఉద్యోగాలకు సంబంధించి వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపర్చేలా కళాశాలలోని నైపుణ్య కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో మహాత్మగాంధీ ఫెలెషిప్ ఫణీంద్ర కుమార్ , జిల్లా స్కిల్ డెవల్మెంట్ అధికారి ప్రణయ్, ఉపాధి అధికారి రఘు, నాక్ ఏడీ నర్సింహారావు, సీ డ్యాక్ జెడీఎం శివప్రసాద్ రెడ్డి, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# 14, 15వ తేదిలలో సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్సై) మెయిన్స్ ఫైనల్ రాత పరీక్షలు



గుంటూరు మేజర్ న్యూస్ : ఈ నెల 14, 15వ తేదిలలో సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్సై) మెయిన్స్ ఫైనల్ రాత పరీక్షలకు సంబంధించి పోలీసు కార్యాలయంలో వున్న కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులు మరియు చీఫ్ సూపరింటెండెంట్స్, ఇన్విజిలేటర్స్, ఇతర ముఖ్య అధికారులతో ప్రత్యేక యస్ ఐ ఎగ్జామినేషన్ చీఫ్ కోఆర్డినేటర్ ఆచార్య సిద్దయ్య, గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ అభ్యర్థుల సెలక్షన్స్ నోడల్ అధికారి సుప్రజ, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కావలసిన మౌళిక సదుపాయాలు ఏర్పాట్లు గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ముఖ్యంగా ఖచ్చితంగా 1. హాల్ టికెట్. 2. ఒరిజినల్ గుర్తింపు పత్రాలు. 3. బ్లూ కలర్ లేక బ్లాక్ కలర్ పెన్. మాత్రమే పరీక్ష హాల్లో కి అనుమతిస్తారని ఎలాంటి ఇతర వస్తువులు అనుమతించరని అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా యస్ ఐ అభ్యర్థుల రెండు రోజుల పాటు (అక్టోబర్ 14(శనివారం), అక్టోబర్ 15 (ఆదివారం) తేదిలలో గుంటూరు మరియు చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో 14 పరీక్ష కేంద్రాలలో ఎస్ ఐ మెయిన్స్ ఫైనల్ రాత పరీక్షలు జరగనున్నాయని జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ తెలిపారు. ఈ సంధర్భంగా గురువారం జిల్లా ఎస్పీ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. పరీక్షలకు సంబంధించి చీఫ్ కోఆర్డినేటర్ మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే పరీక్షలలో నాలుగు పేపర్లు (2 పేపర్లు డిస్క్రిప్టివ్ టైప్ మరియు 2 పేపర్లు ఆబ్జెక్టివ్ టైప్) ఉంటాయి. అక్టోబర్ 14 వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు (పేపర్-%×) ఒ% మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు (పేపర్ %××%) ఉంటుంది. అక్టోబర్ 15 వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు (పేపర్-%×××) ఒ% మధ్యాహ్నం 2.30 %ావీ% నుండి సాయంత్రం 5.30 వరకు (పేపర్-%×ఎ%) పరీక్ష జరగనుంది. మొత్తం 14 కేంద్రాలలో 7145 మంది అభ్యర్థులు ఎస్సై మెయిన్స్ పరీక్ష కు హాజరువుతున్నారని తెలిపారు. దళారుల మోసపూరిత మాటలు , ఉద్యోగాలు ఇప్పిస్తామని.. చెప్పే వారి మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని ఎస్సై మెయిన్స్ ఫైనల్ రాత పరీక్ష రాసే అభ్యర్థులకు గుంటూరు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద మహిళా పోలీసులు వుండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అ చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో పర్యటించి అక్కడ పార్కింగ్ ప్రదేశాలు జిరాక్స్ షాపులు మూసివేత వంటి చూడాలని అధికారులకు సూచించారు. పోలీసు నియామక ప్రక్రియ రాత పరీక్షలు డిఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా , నిష్పక్షపాతంగా జరుగుతాయన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వదంతులు, పుకార్లు నమ్మవద్దన్నారు. పరీక్ష హాజరయ్యే అభ్యర్దులు హాల్ టికెట్ , ఆధార్ వంటి గుర్తింపు కార్డు మాత్రమే తీసుకురావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచ్ లు తీసుకురాకుడదన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్దులు ముందు రోజే ఎగ్జామ్ సెంటర్ల ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలన్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షకు అనుమతించరు అని తెలిపారు. ఏవరైనా పరీక్ష కేంద్రాలలో మాల్ ప్రాక్టిస్ వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్ష జరిగే ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి, కాబట్టి అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్యర్దులకు తెలిపారు. దళారుల గురించి తెలిస్తే డయల్ 100 కు గాని, దగ్గర్లోని పోలీసుస్టేషన్ లో గాని సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఈస్ట్ డివిజన్ ఎయస్పి నిసికేట్ సెల్కి, వెస్ట్ డివిజన్ డి ఎస్ పి శఉమామహేశ్వర రెడ్డి, సౌత్ సబ్ డివిజన్ డి ఎస్ పి మహబూబ్ బాషా, ట్రాఫిక్ డి ఎస్ పి బాల సుందర రావు, దిశా డి ఎస్ పి రామ రావు, డి ఎస్ పి శ్రీ ప్రకాష్ బాబు, చీఫ్ సూపరింటెండెంట్స్ ఇన్విజిలేటర్స్ ఎఆర్ డి ఎస్ పి చంద్ర శేఖర్ రావు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ బాల సుబ్రమణ్యం, శ్రీనివాసరావు, ఐజి కార్యాలయం సి ఐ శ్రీ సుదాకర్, ఆర్ ఐలు రాజారావు, థామస్ రెడ్డి, రమేష్ కృష్ణన్ గారు, యస్ ఐ వెంకట కృష్ణ ఇతర ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నోబెల్ బహుమతులు 2023



ప్రపంచంలో అత్యున్నత పురస్కారాలుగా భావించే నోబెల్ బహుమతులను స్వీడిష్ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం 1901లో ప్రారంభించారు. నోబెల్ బహుమతి అనేది వివిధ రంగాలలో అత్యుత్తమ విజయాలు సాధించిన వారికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం అందించే ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం. ఆల్ఫ్రెడ్ నోబెల్ వీలునామాతో 1895లో దీన్ని స్థాపించారు. తొలుత ఈ బహుమతి భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వైద్యం, సాహిత్యం, శాంతి రంగాలలో మానవాళికి గణనీయమైన కృషి చేసిన వారికి ఇచ్చేవారు.1969 నుంచీ ఆర్థిక శాస్త్రంలో కూడా బహుకరిస్తున్నారు.ఈ బహుమతులను నోబెల్ జ్ఞాపకార్థం ఆయన వర్ధంతి అయిన డిసెంబరు 10న ప్రదానం చేస్తారు.

2023 నోబెల్ బహుమతుల వివరాలు...

### మెడిసిన్‌లో నోబెల్ బహుమతి విజేతలు



న్యూక్లియోసైడ్ బేస్ మోడిఫికేషన్‌లకు సంబంధించిన కీలక ఆవిష్కరణలకు కాటలిన్ కారికో మరియు డ్రూ వైస్మాన్‌లకు 2023 మెడిసిన్‌లో నోబెల్ బహుమతి లభించింది. COVID-19కి వ్యతిరేకంగా అత్యంత ప్రభావవంతమైన mRNA వ్యాక్సిన్‌ల అభివృద్ధిలో ఈ ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాయి. వారి సంచలనాత్మక పరిశోధన రోగనిరోధక వ్యవస్థతో mRNA ఎలా నిమగ్నమై ఉంటుందో అనే అవగాహనను గణనీయంగా ప్రభావితం చేసింది. ఇటీవలి చరిత్రలో అత్యంత ముఖ్యమైన ఆరోగ్య సంక్షోభాలలో ఒకటైన COVID-19 మహమ్మారిని ఎదుర్కోవడానికి వ్యాక్సిన్‌లు సృష్టించటంలో వారి కృషి కీలక పాత్ర పోషించింది.

### భౌతికశాస్త్రంలో నోబెల్ పురస్కారం



భౌతికశాస్త్రంలో నోబెల్ పురస్కారం ఈ ఏడాది ముగ్గురు శాస్త్రవేత్తలు ఫెర్రి అగోస్తిని, ఫెరెన్స్ క్రౌజ్, అన్నె ఎల్ హ్యూలియర్ సంయుక్తంగా అందుకోనున్నారు. అణువు, పరమాణువుల్లోని ఎలక్ట్రాన్స్ డైనమిక్స్‌లపై పరిశోధనలు చేసేందుకు కాంతి తరంగాల ఆటోసెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పద్ధతిని అభివృద్ధి చేసినందుకుగానూ వారు ఈ అవార్డుకు ఎంపికయ్యారు.హ్యూలియర్ భౌతికశాస్త్రంలో నోబెల్ అందుకుంటున్న ఐదో మహిళ కావడం విశేషం.

### ఏమిటీ ఆటోసెకండ్?

ఆటోసెకండ్ అనేది సంక్షిప్త సమయం. ఇది సెకనులో ఒక క్వింటిలియన్ వంతుకు (10 టు ది పవర్ ఆఫ్ 18 సెకండ్స్) సమానం. విశ్వాన్ని నియంత్రించే ప్రాథమిక శక్తులు (ఫండమెంట్ ఫోర్సెస్) గురించి తెలుసుకునేందుకు ఉపయోగించే అనంతమైన సంక్షిప్త సమయమే ఆటోసెకండ్. ఆటోసెకండ్ పల్స్‌ను అతి తీవ్రత గల లేజర్ వ్యవస్థను ఉపయోగించి ఉత్పత్తి చేస్తారు. పరమాణు, పరమాణు భౌతికశాస్త్రంలో వీటిని విరివిగా వినియోగిస్తారు. ఆటోసెకండ్ పల్స్‌తో మన కంటికి కనిపించని అనేక ప్రక్రియలను చూసే వీలు కలిగింది. ఎలక్ట్రాన్ల క్వాంటమ్ మెకానికల్ స్వభావం, రసాయనిక ప్రతిచర్యల సమయంలో ఒకదానితో మరొకటి సంకర్షణ జరుగుతున్నప్పుడు జరిగే మార్పులను దీని ద్వారా గమనించవచ్చు. ఆటోసెకండ్ పల్స్‌లను ఉపయోగించి ఎలక్ట్రాన్లను స్తంభింపజేయవచ్చు. ఆటో సెకండ్ పరిమాణ సమయంలో అణువులు, పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల డైనమిక్స్‌ను సంగ్రహించవచ్చు. ఆటోసెకండ్ సైన్స్‌ను ఉపయోగించి అతి నీలలోహిత (ఎక్స్‌యూవీ), ఎక్స్‌రే కిరణాలను సృష్టించవచ్చు.

### రసాయన శాస్త్రంలో నోబెల్ ప్రైజ్

'క్వాంటం డాట్స్'పై అద్భుతమైన పరిశోధనలు చేసిన ముగ్గురు అమెరికా శాస్త్రవేత్తలకు నోబెల్ పురస్కారం




దక్కింది. నానో టెక్నాలజీకి సంబంధించి 'క్వాంటం డాట్స్' ఆవిష్కరణలో పరిశోధనలకుగాను మౌంజి బావెండి, లూయిస్ ఇ బ్రస్, అలెక్సీ ఐ ఎకిమోవ్‌లను రసాయన శాస్త్రంలో నోబెల్ ప్రైజ్ వరించింది. 'క్వాంటమ్ డాట్స్ అనేవి.. అత్యంత సూక్ష్మమైన నానో పార్టికల్స్. టెలివిజన్, కంప్యూటర్ డిస్‌ప్లేలు, ఎల్‌ఈడీ బల్బులు సహా వివిధ పరికరాల్లో ఈ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. అంతేగాక ఈ టెక్నాలజీని వాడుతూ వైద్యులు కణితి తొలగింపు ఆపరేషన్లు కూడా చేస్తున్నారు'

### క్వాంటం డాట్స్?

కృత్రిమంగా సృష్టించిన అణువుల్ని 'క్వాంటం డాట్స్' అంటారు. సైంటిఫిక్‌గా 'సెమీ కండక్టర్ నానోక్రిస్టల్స్' అని కూడా పిలుస్తారు. వీటి పరిమాణం అత్యంత సూక్ష్మం. ఎంతంటే.. ఒక మీటర్‌ను 100కోట్ల భాగాలుగా విడగొడితే, అందులో ఒక భాగం నానోమీటర్ అవుతుంది. 'క్వాంటం డాట్స్' విద్యుత్ ఆవేశాన్ని, పారదర్శక స్వభావాన్ని కలిగివుంటాయి. సెన్సార్లు, వైద్య పరికరాలు, ఇండస్ట్రియల్ క్వాలిటీ కంట్రోల్.. ఇలా అనేక విభాగాల్లో వీటిని వినియోగిస్తున్నారు. అత్యంత శక్తివంతమైన సోలార్ సెల్స్‌ను తయారీకి కారణం క్వాంటం డాట్స్. నూతన తరం ఎల్‌ఈడీల తయారీకి ఇదే ప్రధాన మూలాధారం.

### సాహిత్య నోబెల్



నార్డిక్ దేశాల సాహిత్యంలో అద్భుతమైన నాటకాలు, నవలలు, చిన్న పిల్లల కథలు రాసిన ప్రముఖ నార్వే రచయిత జాన్ ఫోసెను 2023 సాహిత్య నోబెల్ వరించింది. 'వినూత్న నాటకాలు, గద్య పద్య రచనలు చేశారు. మాటల్లో చెప్పలేని ఎన్నో అంశాలకు ఆయన తన రచనల ద్వారా స్వరాన్ని ఇచ్చారు. మానవ అభద్రత, చింత, ఆతృత, ఆందోళన మొదలైన వాటికి ప్రాధాన్యం ఇచ్చారు' అని నోబెల్ లిటరేచర్ కమిటీ పేర్కొంది. ఆయన రాసిన 40 వరకు నాటకాలు, నవలలు, చిన్న పిల్లల కథలు డెన్మార్క్, నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, ఐస్‌లాండ్ దేశాల్లో ఎంతగానో ఆదరణ చూరగొన్నాయి. ద నేమ్, డ్రీమ్ ఆఫ్ ఆటం, ఐయామ్ విండ్.. నాటక ప్రదర్శనలు యూరప్, అమెరికాలో చాలా ప్రఖ్యాతి గాంచాయి.

నార్వేలో అధికార భాషగా గుర్తింపు అందుకున్న 'బోక్మాల్'లో కాకుండా కేవలం 54 లక్షల మంది చదవగల, రాయగల 'న్యోనోరస్క్' భాషలో జాన్ ఫోసె రచనలు సాగటం గమనార్హం. ఆయనకు నోబెల్ సాహిత్యం దక్కటంపై గ్రామీణ నార్వే పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నది. 95ఏండ్ల తర్వాత నార్వే రచయితకు నోబెల్ ప్రైజ్ వచ్చిందని, న్యోనోరస్క్ భాషకు ఇది చరిత్రాత్మక రోజుగా నార్వే సాంస్కృతిక మంత్రి జాఫ్రే పేర్కొన్నారు. జాన్ ఒలావ్ ఫోసె 1959లో నార్వేలోని హేగ్‌సండ్ ప్రాంతంలో జన్మించారు. సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్న ఆయన లిటరేచర్‌లో పట్టా పొందారు. 1983లో ఆయన 'రెడ్, బ్లాక్' పేరుతో తొలి నవల రాశారు. ఆ తర్వాత అనేక నాటకాలు, చిన్న కథలు, కవిత్వాలు, చిన్నారుల పుస్తకాలు రచించారు.

### నర్గెస్ మొహమ్మదికి నోబెల్ శాంతి బహుమతి



ఇరాన్‌లో మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నర్గెస్ మొహమ్మదికి 2023 నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఇరాన్‌లో మానవ హక్కులు, అందరికీ స్వేచ్ఛ అన్న నినాదాంతో ఆమె ఉద్యమం నడిపారు. సాంప్రదాయ ఛాందస వాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. మానవ హక్కుల అడ్వకేట్‌గా ఆమె ఇరాన్‌లో పేరుగాంచారు. టెహ్రాన్‌లోని ఎవిన్ జైలులో గత ఏడాది రాజకీయ ఖైదీలను బంధించిన సమయంలో జరిగిన నిరసనల్లో మొహమ్మది పాల్గొన్నారు. వుమెన్-లైఫ్-ఫ్రీడం నినాదంతో ఆమె నిరసనలు చేపట్టారు. మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన నర్గెస్.. తన జీవితాన్ని జైలుకే అంకితం చేసింది. ఆమెను దాదాపు 13 సార్లు ఇరాన్ సర్కార్ అరెస్టు చేసింది. అయిదు సార్లు ఆమెను దోషిగా నిర్ధారించారు. ఆమెకు దాదాపు 31 ఏళ్ల జైలుశిక్షను వేశారు. 154 కొరడా దెబ్బలు కూడా తిన్నది. ప్రస్తుతం మొహమ్మది ఇంకా జైలులోనే ఉన్నారు.

### ఆర్థిక శాస్త్ర నోబెల్



ప్రతిష్ఠాత్మక ఆర్థిక శాస్త్ర నోబెల్ బహుమతి ఈ ఏడాది అమెరికాకు చెందిన ప్రొఫెసర్ క్లాడియా గొల్డిన్‌ను వరించింది. లేబర్ మార్కెట్‌లో మహిళా కార్మిక ఉత్పాదక శక్తిపై పరిశోధనకు గాను రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ అవార్డును ప్రకటించింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఈమె.. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ అందుకున్న మహిళల్లో మూడో వారు. 1946లో న్యూయార్క్‌లో జన్మించిన క్లాడియా గోల్డిన్, శతాబ్దాలుగా మహిళల సంపాదన, కార్మిక మార్కెట్ భాగస్వామ్యానికి సంబంధించిన మొదటి సమగ్ర ఖాతాను అందించారు. శ్రామిక రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని అర్థం చేసుకోవటం, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు పరిష్కారం కనుక్కోవటం, లింగ అంతరం ప్రధాన వనరులను ఈ పరిశోధనలు వెల్లడిస్తాయి.

గత ఏడాది నోబెల్ గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అందజేయగా.. ఈ సారి ఆబహుమతిని మరింత పెంచుతూ 11 మిలియన్ల క్రోనర్లు ఇవ్వనున్నారు.నోబెల్ విజేతలకు డిసెంబర్ 10న బహుమతులను ప్రదానం చేయనున్నారు.

నోబెల్ బహుమతి గ్రహీతలలో 11మంది భారతీయులు (వారిలో నలుగురు భారతీయ పౌరులు, ఏడుగురు భారతీయ పూర్వీకులు లేదా వారి నివాసులు). రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ పురస్కారం పొందిన మొదటి భారతీయ పౌరుడు.

## నోబెల్ బహుమతులు – 2023

| నోబెల్ ప్రైజ్ కేటగిరీ | విజేతలు | ప్రకటన తేదీ | ఎంపిక చేసే సంస్థ | ఎందుకు ప్రకటించారు |
|---|---|---|---|---|
| మెడిసిన్ | కటాలిన్ కారికో మరియు డ్రూ వైస్మాన్ | 2 అక్టోబర్ 2023 | కరోలిన్ మెడికల్ ఇన్స్టిట్యూట్, స్వీడన్ | COVID-19కి వ్యతిరేకంగా అత్యంత ప్రభావవంతమైన mRNA వ్యాక్సిన్‌ల అభివృద్ధి |
| భౌతికశాస్త్రం | పియరీ అగోస్టిని, ఫెరెన్క్ క్రౌజ్ మరియు అన్నే ఎల్' హ్యులియర్ | 3 అక్టోబర్ 2023 | రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, స్టాక్‌హోమ్ | అణువు, పరమాణువుల్లోని ఎలక్ట్రాన్స్ డైనమిక్స్‌లపై పరిశోధనలు, కాంతి తరంగాల ఆటోసెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పద్ధతి అభివృద్ధి |
| రసాయన శాస్త్రం | మౌంగి బావెండి, లూయిస్ బ్రస్ మరియు అలెక్సీ ఎకిమోవ్ | 4 అక్టోబర్ 2023 | రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, స్టాక్‌హోమ్ | నానో టెక్నాలజీకి సంబంధించి 'క్వాంటం డాట్స్' ఆవిష్కరణ |
| సాహిత్యం | జోన్ ఒలావ్ ఫోస్సే | 5 అక్టోబర్ 2023 | స్వీడిష్ అకాడమీ, స్టాక్‌హోమ్ | నార్డిక్ దేశాల సాహిత్యంలో వినూత్న నాటకాలు, గద్య పద్య రచనలు |
| శాంతి | నర్గెస్ మొహమ్మది | 6 అక్టోబర్ 2023 | నార్వేజియన్ నోబెల్ ఇన్స్టిట్యూట్, ఓస్లో | ఇరాన్‌లో మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం |
| ఆర్థిక శాస్త్రం | ప్రొఫెసర్ క్లాడియా గొల్డిన్ | 9 అక్టోబర్ 2023 | బ్యాంక్ ఆఫ్ స్వీడన్ | లేబర్ మార్కెట్‌లో మహిళా కార్మిక ఉత్పాదక శక్తిపై పరిశోధన |

# వైభవంగా అంకమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెద్దకూరపాడు బస్టాండ్ వద్ద గల సృష్టి స్థితిలయ కారిని జగత్ జనని సర్వశక్తి ప్రదాయిని కోరిన కోర్కెలు తీర్చే కలపవల్లి భక్తులపాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అంకమ్మ తల్లి దేవాలయ 23వ వార్షికోత్సవ వేడుకలను దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారులు ఎనుముల రాములు, గంగాధర్లు అమ్మవారికి విశేష అలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి తమ తమ మొక్కులను చెల్లించుకు న్నారు. అనంతరం దేవాలయ భజన సమాజం చే ప్రముఖ భజన మాస్టర్ కాకర్ల పరమేశ్వర రావు ఆధ్వర్యంలో ఆలపించిన భక్తి గేయాలు అందరినీ మంత్రము గ్ధుల్ని చేశాయి. సాయంత్రం జై గణేశా కోలాట భజన బృందం కోలాటం మాస్టారు తుల్లూరి సాంబ శివరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మల్లి ,కృష్ణల పర్యవేక్షణలో విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడానికి సహకరించిన గ్రామ పెద్దలకు భక్తులు అందరికీ దేవాలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# బీసీలకి అండగా జగనన్న పిన్నెల్లి సోదరులు



రెంటచింతల మేజర్ న్యూస్ : పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా పార్టీ నమ్ము కుని పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి. పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు, ముందుగా ముత్యాలమ్మ గుడిలో పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు, అనంతరం ఏర్పాటుచేసిన గుర్రాలపై ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి దగ్గర నుంచి రెంటాల ఆటో స్టాండ్ మీదుగా మెయిన్ సెంటర్కు వచ్చి అక్కడినుంచి పంచాయతీ కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్లారు. రెంటచింతల లోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇంచార్జ్ సర్పంచ్‌గా బాధ్యత సేకరిస్తున్న పేర్ల చౌడమ్మ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పందంలో భాగంగానే పూజల పుష్పవతి రామయ్య, రెండున్నర సంవత్సరాలుగా పేర్ల చౌడమ్మ రెండున్నర సంవత్సరాలుగా నిర్ణయించినట్లు సర్పంచులు గా కొనసాగుతారన్నారు. మన జగనన్న ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్విస్తుంది అని తెలిపారు ఇందులో భాగంగానే బిసి మహిళ నేడు ఇన్చార్జి సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరిస్తున్నారు పార్టీ కోసం పనిచేసిన అందరికీ సమన్యాయం ఉంటుందని పేర్కొన్నారు అందరూ కలిసికట్టుగా కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు రెంటచింతలలో గడపగడపకు కార్యక్రమం జరుగుతుం దని ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను తెలియజేసేందుకు అధికారు లు కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పావతి రామ య్య, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పేర్ల ముత్తయ్య, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, దుర్గి మిర్చి యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మాజీ సర్పం చ్ అల్లం మర్రెడ్డి, పల్లెర్ల సత్య వెంకట్రామిరెడ్డి, పల్లెర్ల కోటిరెడ్డి, తుమ్మ ఇన్నారెడ్డి, వెన్న వెంకటేశ్వర రెడ్డి, శ్యామల రవి కిషోర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి నవ్వులూరి భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సొంటి రెడ్డి నర్సిరెడ్డి, పెద్ద సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్య కోర్సుల్లో మంచి శిక్షణ ఇవ్వాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలోని పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకుఅవసరమైన వృత్తి విద్యా నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఉపాధి, నైపుణ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి జిల్లాలో ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశ ాలలో నైపుణ్యాల అధునీకరణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమలలో ఉపాధి అవసరాలకు అనుగుణంగా పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలో సంబంధిత పరిశ్రమల భాగస్వామ్యంతో విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ అందించేందుకు ఒప్పందాలు చేసుకోవాలన్నారు. కళాశాలలోని అన్ని బ్రాంచీల విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ కోసం పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు వారు అభ్యసిస్తున్న కోర్సులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలలో డిమాండ్ ఉన్న ఉద్యోగాలకు సంబంధించి వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపర్చేలా కళాశాలలోని నైపుణ్య కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో మహాత్మగాంధీ ఫెలెషిప్ ఫణీంద్ర కుమార్, జిల్లా స్కిల్ డెవల్మెంట్ అధికారి ప్రణయ్, ఉపాధి అధికారి రఘు, నాక్ ఏడీ నర్సింహారావు, సీ డ్యాక్ జెడీఎం శివప్రసాద్ రెడ్డి, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి సూచికలపై కలెక్టర్ సమీక్ష



గుంటూరు, మేజర్ న్యూస్ : గ్రామ అభివృద్ధి సూచికలకు సంబంధించిన అంశాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా గ్రామ, మండల స్థాయి అధికారులతో జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. ఓురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి గ్రామ అభివృద్ధి సూచికల అమలుపై జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల సుస్థిర అభివృద్ధికి సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి 667 గ్రామ అభివృద్ధి సూచికలను నిర్దేశించటం జరిగిందన్నారు. ఈ సూచికల స్థాయి ప్రకారం సంబంధిత ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలపై ర్యాకింగ్ కేటాయించటం జరుగుతుందన్నారు. నిర్దేశించిన మేరకు గ్రామ అభివృద్ధి సూచికల స్థాయి ఉండేలా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ పంచాయితీ శాఖ జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ శాఖలు వారికి సంబంధించిన అభివృద్ధి సూచికలు మెరుగ్గా ఉండేలా అవసరమైన అన్ని కార్యక్రమాలు క్షేత్రస్థాయి ఉద్యోగులతో నిరంతరం పర్య వేక్షించాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈఓ మోహనరావు, జిల్లా పంచాయితీ అధికారి కేశవరెడ్డి, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ బ్రహ్మయ్య. ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డీఈఓ శైలజ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, సీపీఓ శేషశ్రీ, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, జిల్లా విభిన్నప్రతిభావంతులశాఖ ఏడీ సువార్త, జిల్లా, డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# పంప్ హౌస్‌లో మోటర్ మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పిఆర్కె




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మున్సిపల్ పంప్ హౌస్ లో జరుగుతున్న మోటర్ మరమ్మత్తు పనులను ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు కమిషనర్ ఇవి రమణబాబులతో కలసి గురువారం పరిశీలన చేశారు. మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, పట్టణ ప్రజలకు మంచినీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఇ మధుసూదన్, ఏఈ శామ్యూల్ ఆదిత్య తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ బాబుతోనే



ఈపూరు మేజర్ న్యూస్ : మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమాన్ని మండలం లోని అంగళూరు, ముప్పాళ్ల గ్రామాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అన్ని బూతుల్లో నాయకులు తిరిగి పాంప్లేట్లు పంచుతూ నిర్వహించటం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చంద్రబాబు కి అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. అన్యాయంగా అక్రమంగా కేసుల్లో ఇరికించి ఎటువంటి ఆధారాలు చూపకుండా బాబు గారిని అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. ఎంతోమంది విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా స్కిల్స్ నేర్పించి ఉద్యోగాలు వచ్చేలాగా చేయడమే బాబు చేసిన తప్పా అని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగ కల్పన కరువైందని అన్నారు. ఉద్యోగస్తులకు కూడా సకాలంలో జీతాలు దుస్థితిలో ఉన్నామన్నారు. చివరికి రైతులకు ఎరువులు కూడా సకాలంలో అందించలేని పరిస్థితి ఈ ప్రభుత్వం వచ్చిందన్నారు. చంద్రబాబు హయాంలో ఉద్యోగస్తులు విద్యార్థులు రైతులు సస్యశ్యామలంగా ఉన్నారన్నారు. తప్పులను ఎత్తిచూపితే అక్రమ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో పెట్టడం తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఎంతకాలంఅయినా ఇలా అక్రమ కేసులు పెడుతూ ఉంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విడుపులపాటి అన్నమయ్య, కంచెటి చందర్రావు, పులుకూరి శ్రీనివాసరావు, జాస్తి బుచ్చయ్య,సూరే కోటయ్య, ఒంగోలు నాగేశ్వరరావు, ఊట్లపాపారావు, గుమ్మడి సైదారావు,దండే సురేష్, పులుకూరి రంగారావు, దేగల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



ఈపూరు మేజర్ న్యూస్:- మండలంలోని శ్రీనగర్ సమీపంలో కోళ్ల ఫారం నందు విద్యుత్ షాక్ గురై మహిళ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వీరేంద్ర నిరాకర్ దంపతులు కోళ్లఫారం వద్ద కూలి పనులు చేసుకుంటూ అక్కడే నివాసం ఉంటున్నారు. నీరాకర్ భార్య జానీ(35) స్నానం చేసి తీగపై బట్టలు ఆరవేస్తుండగా ఇనుప తీగకు కరెంటు సరుపరా కావడంతో విద్యుత్ షాక్ గురై ఆమె మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.కె మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు.

# త్వరలో మారనున్న ఎంపీపి పదవి

## రాజకీయ ఒప్పందంలో భాగంగానే ఉపఎంపిపి రాజీనామా కాపులకు ఎంపీపీ పదవి దక్కే అవకాశం..?



కారంపూడి, మేజర్ న్యూస్: మండలపరిషత్ ఎన్నికలు జరిగి రెండేళ్లు పూర్తి కావటంతో కారంపూడి మండలంలో పదవుల పంద్యారం మొదలైంది. రాజకీయ ఒప్పందంలో భాగంగా ప్రస్తుత ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి ఎంపీపి పదవి రాజీనామా చేసే అవకాశాలు నిండుగా కనపడుతున్నాయి. మాచర్ల నియోజకవర్గంలో అన్ని మండలాలు మండల పరిషత్ ఎన్నికలలో వైఎస్ఆర్సీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో కారంపూడి మండలానికి సంబంధించి పార్టీ అధిష్టానం పదవుల పంపిణి చేపట్టినట్లు సమాచారం. మొదటిసారి రెడ్డి సామజికవర్గానికి రెండవసారి కాపు సామజికవర్గానికి మూడవసారి కమ్మ సామజికవర్గానికి ఎంపిపి పదవి కేటా యించినట్లు విశ్వాసనియ సమాచారం. ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి పదవిని చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో కారంపూడి మండలంలో పదవుల పంద్యారం షురూ అయింది. రెండవసారి పదవి చేపట్టే ఎంపీటీసీ ఎన్నికల నిబంధనల ప్రకారం ఉపఎంపిపి అయ్యుండాలి ఈ నేపథ్యంలో రెండవ ఎంపీపి కోసం రాజకీయ ఒప్పందంలో భాగంగా ప్రస్తుత వైస్ ఎంపీపి గుండెబోయిన. అమృతలక్ష్మి బుధవారం ఉపఎంపీపి పదవికి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని జిల్లా పరిషత్ సిఈఓకు స్వయంగా అందించారు. రెండవ విడత ఎంపిపి పదవి కాపు సామజిక వర్గానికి ఇవ్వాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధిష్టానం ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మండలంలో కాపు సామజిక వర్గానికి చెందిన ఏకైక కారంపూడి 2 ఎంపీటీసీ బొమ్మిన. సావిత్రి అల్లయ్యకు ఎంపీపి పదవి లైన్ క్లియర్ అయినట్లు సమాచారం. ఏది ఏమైనా కారంపూడి మండలంలో త్వరలో ఎంపీపి పదవి మారనుంది.

# సహకార బ్యాంకుల ద్వారా పాడి రైతులకు స్వల్ప కాలిక రుణాలు



గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో పాడి రైతులను ప్రోత్సహించేందుకు జగనన్న పాలవెల్లువ పథకంలో సహకార బ్యాంకుల ద్వారా పాడి రైతులకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలు నిర్దేశిత లక్ష్యాల మేరకు మంజూరు చేసేందుకు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్. జవహర్ రెడ్డికి తెలిపారుగురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్.జవహర్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రెవెన్యూకు సంబంధించి రీసర్వే, జాతీయ రహదారులకు భూముల సేకరణ, ఎంపీఎఫ్సీ గోడౌన్లకు స్థలాల కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ, డైరీ డెవలప్మెంట్, మిలెట్స్ ప్రమోషన్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, ఉపాధి హామీ పథకం పనులు, స్వామిత్వ, జగనన్నకు చెబుదాం అంశాలకు సంబంధించి జిల్లాల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్. జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తో కలసి పాల్గొన్నరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంచేందుకు పాడి రైతులకు రోజువారి ఖర్చులకు స్వల్పకాలిక రుణాలు, పాడి గేదేల కొనుగోలు దీర్ఘకాలిక రుణాలు మంజూరుకు జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాని కి అనుగుణంగా మండలాలు వారీగా లక్ష్యాలు కేటాయించటం జరిగిందన్నా రు. ఇప్పటికే నిర్దేశించిన లక్ష్యాల మేరకు పాడి రైతులను గుర్తించి రుణాలకు దరఖాస్తులు చేయించటం జరిగిందని, సహకార బ్యాంకు ద్వారా రుణాల మంజూరుకు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లాకు రెండవ దశలో మంజూ రు చేసిన ఎంపీఎఫ్సీ గౌడన్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలు త్వరితగతిన కేటాయిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో మోహనరావు, పంచాయితీ రాజ్ ఇంజనీ రింగ్ ఎస్ఈ బ్రహ్మయ్య, డీపీవో కేశవరెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, పశుసంవర్థకశాఖ జేడీఏ జెపీ వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, సీపీఓ శేషశ్రీ పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రైతన్నల కష్టాలు కనిపించట్లేదా? : ప్రత్తిపాటి

## కనపర్రులో బీడులుగా మారిన పొలాలు పరిశీలించిన ప్రత్తిపాటి, మన్నవ



నాదెండ్ల, మేజర్ న్యూస్ : సాగునీటి కోసం రైతన్నలు పడుతున్న కష్టాలు సీఎం జగన్కు కనిపిస్తున్నాయా? కళ్లముందే పంటలు ఎండిపోతున్న రైతులకు దిక్కు ఎవరని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ప్రశ్నించారు. జగన్రెడ్డి నిర్లిప్తత, అసమర్థత, ముందుచూపు లేమితో పొలాలన్నీ బీడుగా మారాయన్నారు. నాదెండ్ల మండలం కనపర్రు పంచాయతీ పరిధిలోని మల్లాయపాలెంలో బీడులుగా మారిన పొలాలను గుంటూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావుతో కలసి ప్రత్తిపాటి పరిశీలించారు. పొలాలను సందర్శించిన తర్వాత రైతులతో మాట్లాడారు. వర్షాలు లేక సాగునీటిని విడుదల చేయకపోవడంతో పొలాలు బీడు భూములుగా మారాయని రైతుల తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సాగర్ కింద పంటలు సాగు చేస్తున్న రైతుల ఆశలన్నీ అడియాశలయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందక వందల ఎకరాలు నెర్రెలు వారుతుండగా, లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఓ వైపు కరవు, మరోవైపు జగన్రెడ్డి అలసత్వంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీజన్లో ఆయకట్టుకు నీటికోటాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక విడుదల చేయకపోవడం.. ఆరుతడి పంటలు పేరు చెప్పి చేతులు దులుపుకోవడం తప్ప ముఖ్యమంత్రి, వ్యవసాయ, నీటిపారుదల శాఖల మంత్రు లు ఈ ప్రాంత రైతులకు ఏం చేశారో చెప్పాలని ఆయన నిలదీశారు. ఇప్పటికే తీవ్ర వర్షాభావంతో ఖరీఫ్ను కోల్పో యిన సాగర్ రైతులకు వచ్చే సీజన్కైనా నీళు ఇస్తారో లేదో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. అనేక కష్టాలకు ఎదురీది కాస్తోకూస్తో సాగు చేసిన వారి పరిస్థితీ దయనీయంగా మారిందని వాపోయారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో కూడా ఎక్కడా చుక్కనీళ్లు కూడా లేని పరిస్థితుల నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు నేడు దీనస్థితిలో ఉన్నారన్నారు. చంద్రన్న వ్యవసాయాన్ని పండగ చేయగా, జగ న్రెడ్డి వ్యవసాయాన్ని దండగ చేశారని మండి పడ్డారు. వ్యవసాయ రంగాన్ని, రైతులను ఆదుకు నేందుకు భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో అన్నదాత పథకాన్ని చంద్రబాబు ప్రకటించారని, రైతన్నకు నిరంతరం అండగా ఉండటమే చంద్రన్న ఆశయం అని పేర్కొన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థికసాయం అందిస్తామ న్నారు. వైకాపా ప్రభుత్వం ఒక్క నీటిపారుదల ప్రాజెక్టునైనా పూర్తి చేసి ఎకరా భూమికీ నీరు పారించిన దాఖలాలు లేవన్నారు. పంటలకు బీమా ఉందో లేదో కూడా ప్రశ్నార్థకమే అని.. ఉచిత బీమా పేరుతో రైతుల మెడకు ఉరితాడు బిగిస్తు న్నారని మండిపడ్డారు. జగన్రెడ్డి ప్రభుత్వం చేతగానితనం, అసమర్థతతో నీటిపారుదల రంగా న్ని నీరుగార్చారని మన్నవ సుబ్బారావు మండిప డ్డారు. సమృద్ధిగా వర్షాలు కురిసినా నీటి నిల్వను సక్రమంగా లేకపోవడం వల్లే గ్రామీణ ప్రాంతాల్లో మాగాణి భూములన్నీ ఎడారిగా మారిపోయాయని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంట ఉత్పత్తి పడిపోతే రాబోయే రోజుల్లో తినడానికి బియ్యం కూడా దొరకని పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. నీటిపారుదల రంగం సక్రమంగా లేకపోతే భవిష్యత్తుల్లో తాగు, సాగు, విద్యుత్ సమస్యలు ఏర్పడే అవకాశం లేకపోలేదని మన్నవ హెచ్చరించారు. ఈ పంట పొలాల పరిశీల నలో నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గారు, గుంటూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు గారు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తెల్లా సుబ్బరావు ,నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఇనగంటి జగదీష్ ,నియోజకవర్గ రైతు అద్యక్షులు అంబటి సొంబాబు, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు, రాష్ట్ర బీసీ నాయకులు మనోహర్, రాష్ట్ర రైతు నాయకులు గుర్రం పుర్ణచంద్రరావు ,గ్రామ అద్యక్షులు నాగోతు అంతయ్య మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఫోన్లకు బానిసైనారా... ఈ చిట్కాలు పాటించండి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: మీరు అతిగా ఫోన్ వాడుతున్నారా? ఫోన్ విడిచిపెట్టి ఒక్క క్షణం కూడా ఉండలేకపోతున్నారా? అయితే ఇది మీ కోసమే. కొన్ని సింపుల్ చిట్కాలతో మీ ఫోన్ అడిక్షన్ సమస్యను పూర్తిగా తొలగించుకోవచ్చు. మరి అవేమిటో ఇప్పుడు తెలుసుకుందామా? నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్ఫోన్స్ మన జీవితాన్ని చాలా సుఖమయం చేశాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మనకు కావాల్సిన సమాచారాన్ని, ఎంటర్టైన్మెంట్ను పొందడానికిబీ ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎవరితోనైనా సులువుగా కాంటాక్ట్ కావడానికి ఈ స్మార్ట్ఫోన్స్ మనకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అయితే వీటిని ఒక పరిధి మేరకు ఉపయోగిస్తే మంచిదే.. కానీ చాలా మంది పరిమితికి మించి ఫోన్ వాడుతూ ఉంటారు. ఒక విధంగా చెప్పాలంటే ఫోన్లకు బానిసలు (అడిక్ట్) అవుతుంటారు. ఇది ఏ మాత్రం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. అందుకే ఈ ఫోన్ అడిక్షన్ సమస్య నుంచి ఎలా బయటపడాలో ఇప్పుడు తెలుసుకుందాం.

1. అవగాహన పెంచుకోవాలి : మీరు ఫోన్కు బాగా అడిక్ట్ అయ్యుంటే.. ముందుగా దానికి గల కారణాలను అన్వేషించాలి. మీరు అధికంగా ఫోన్ వాడడం వల్ల.. మీరు రోజూ చేయాల్సిన పనులకు ఏ మేరకు అంతరాయం కలుగుతుందో చూడాలి. అలాగే మీ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులతో గల సంబంధాలను ఫోన్ వాడకం ఏ విధంగా ప్రభావితం చేస్తుందో చూసుకోవాలి. అంటే మీ సమస్యను మీరే గ్రహించుకోగలగాలి. అవసరమైతే వేరొకరి సహాయం తీసుకోవాలి. సమస్య పరిష్కారానికి ఏం చేయాలనే విషయంపై కూడా ఒక అవగాహనకు రావాలి.

2. సరైన లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి : ఫోన్ వాడకాన్ని అదుపులో ఉంచుకోవాలంటే.. ముందుగా మీ స్క్రీన్ టైమింగ్ను వీలైనంత వరకు తగ్గించుకోవాలి. అందుకోసం మీ వర్కింగ్ అవర్స్లో ఫోన్ను మ్యూట్లో పెట్టుకోవాలి. రాత్రి పడుకునే సమయంలోనూ ఫోన్ను సైలెంట్లో పెట్టుకోవాలి. అలాగే ఫోన్ ఇంటిలోనే ఉంచి, స్నేహితులతో, సన్నిహితులతో కలవాలి. కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా ఆ రోజు విశేషాల్ని పంచుకోవాలి. ఇలా క్రమక్రమంగా ఫోన్ అడిక్షన్ నుంచి బయటపడేందుకు కృషి చేయాలి.

3. మానిటరింగ్ యాప్స్ ఉపయోగించాలి : మనం రోజు వారీగా ఎంత సేపు ఫోన్ వాడుతున్నాం అనే విషయాన్ని ట్రాక్ చేసుకోవాలి. ఇందుకోసం ప్రస్తుతం ఆన్లైన్లో బోలెడ్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఒక బెస్ట్ యాప్ను ఇన్స్టాల్ చేసుకుని, ఫోన్ వాడకం కోసం నిర్దిష్ట సమయాన్ని సెట్ చేసుకోవాలి. ఆ సమయం పూర్తి అయిన వెంటనే.. మీకు అలెర్ట్ వస్తుంది. దీనితో మీరు వెంటనే ఫోన్ వాడకాన్ని ఆపేయడానికి వీలవుతుంది.

4. ఫోన్-ఫ్రీ జోన్ను ఏర్పాటుచేసుకోవాలి : మనకు మనమే కొన్ని నియమాలు ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా బెడ్ రూమ్లో, భోజనాల గదిలో, కార్యాలయంలో ఫోన్ ఉపయోగించకూడదని ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇది మొదట్లో కష్టంగానే ఉన్నప్పటికీ.. తరువాత క్రమక్రమంగా ఫోన్ అడిక్షన్ అనేది బాగా తగ్గుతుంది.

5. స్క్రీన్-ఫ్రీ టైమ్ : వాస్తవానికి భోజనం చేసేటప్పుడు, నిద్రపోయే ముందు ఫోన్ వాడకూడదు. అందుకే ఇలాంటి సమయంలో కచ్చితంగా ఫోన్ను దూరం పెట్టాలి. అప్పుడే తిన్నది వంటబడుతుంది. అలాగే మంచి నిద్ర కూడా పడుతుంది. 6. పనికిరాని నోటిఫికేషన్లను డిజేబుల్ చేయాలి : మనం బ్రౌజింగ్ చేసేటప్పుడు.. చాలా నోటిఫికేషన్లను ఎనేబుల్ చేసుకుని ఉంటాం. దీని వల్ల అస్తమానం ఏదో ఒక నోటిఫికేషన్ వస్తూనే ఉంటుం ది. ఫలితంగా మన టైమ్ బాగా వేస్ట్ అవుతూనే ఉంటుంది. కనుక అనవసరమైన నోటిఫికేషన్లను వెంటనే డిజేబుల్ చేసుకోవాలి. దీని వల్ల మీరు చేస్తున్న పనిని నుంచి డిస్ట్రాక్ట్ కాకుండా ఉంటారు. అంతేకాదు మీ ఫోన్ యుసేజ్ టైమ్ కూడా బాగా తగ్గుతుంది.

7. ప్రత్యామ్నాయాలపై దృష్టి కేంద్రీకరించాలి : ఫోన్ వాడడానికి బదులుగా పుస్తకాలు చదవడం, వ్యాయామాలు చేయడం, ఆటలు ఆడడం లాంటివి చేయాలి. లేదా మీలోని సృజనాత్మకతకు పదును పెట్టే పనులు చేయాలి. దీని వల్ల కచ్చితంగా ఫోన్ అడిక్షన్ అనేది క్రమంగా తగ్గుతుంది. 8. మెడిటేషన్, యోగా చేయాలి : మెదడును ప్రశాంతంగా ఉంచడానికి యోగా, ధ్యానం (మెడిటేషన్) బాగా ఉపయోగపడతాయి. వీటిని రోజూ ప్రాక్టీస్ చేయడం వల్ల మీ ఆలోచన తీరు బాగా మెరుగవుతుంది. ఫలితంగా ఫోన్ వ్యసనాన్ని చక్కగా నియంత్రించుకోగలుగుతారు.

9. సాయం తీసుకోవాలి : మీరు కనుక కచ్చితంగా ఫోన్ అడిక్షన్ను తగ్గించుకోవాలని అనుకుంటే.. అందుకు మీ కుటుంబ సభ్యుల, సన్నిహితుల, స్నేహితుల సహకారం తీసుకోండి. ఈ విషయంలో ఎలాంటి మొహమాటాలకు పోవద్దు. వారు మీకు కచ్చితంగా సాయం చేస్తారు. అప్పటికీ మీ వల్ల కాకపోతే.. మంచి వైద్యుని సంప్రదించాలి.

10. వాస్తవంలోకి రావాలి : ఫోన్లో మనం చాలా వరకు అవాస్తవిక ప్రపంచాన్ని చూస్తూ ఉంటాం. దాని నుంచి బయటపడాలంటే.. కచ్చితంగా వాస్తవంలోకి రావాల్సి ఉంటుంది. ఇది అంత సులువు కావనప్పటికీ.. మనస్సు పెడితే కచ్చితంగా మార్గం దొరుకుతుంది. కొన్ని సార్లు మనం నియమాలు తప్పుతాం. అయినా నిరుత్సాహపడకండి. అప్పుడే మీరు క్రమంగా ఫోన్ అడిక్షన్ నుంచి తప్పించుకోగలుగుతారు.